శంభో మహాదేవ

# 2013 - 2014 - దినచర్య

## ఏప్రిల్-2013

11 – ఉగాది సాంప్రదాయ కార్యక్రమాలు, నూతన వ్యవహారాల ప్రారంభం, ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకొనుటకు మంచి రోజు.

12 – ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల ద్వారా మీ పనులు సాధించు కోవడానికి అనుకూలమైన రోజు.

13 – ఇతరులకు వస్తు, వాహనాలు ఇవ్వద్దు. చేతికి వచ్చిన కాగితాలను తీసుకోవడానికి వాయిదా వేయవద్దు.

14 – సెంటిమెంట్‌కు వ్యతిరేకంగా ఏ పనీ చేయవద్దు. పెండింగ్‌లో వున్న కరస్పాండెన్స్‌పై దృష్టి సారించడానికి అనుకూలమైన రోజు.

15 – రావలసిన ప్రయోజనాలకు అందవలసిన సొమ్ముకై ప్రయత్నాలు ముమ్మరం చేయడానికి అనుకూలమైన రోజు.

16 – సన్నిహితుల ఆంతర్యం తెలుసుకుని జాగ్రత్తపడడానికి అనుకూలమైన రోజు.

17 – ఔషధ మొక్కలు వనమూలికల విషయాలకు అనుకూలం.

18 – బిల్లుల చెల్లింపులో మీ వాదన వినిపించడానికి కంప్లయింట్స్ ఇవ్వడానికి నష్టం భర్తీ చేసుకునే యత్నాలకు మంచిరోజు.

19 – సీతారాముల కళ్యాణం చేయడానికి చేతనైన విధంగా సహకరించండి. విష్ణు నామం – రామ నామం కనీసం వినండి.

20 – మారు బేరానికి సంబంధించిన లావాదేవీలకు ఉత్తమం.

21 – ప్రయాణాలు, రాయబారాలు, రహస్య సంప్రదింపులకు అనుకూలమైన రోజు.

22 – ప్రకటనలకు, ప్రచారానికి, భూ విక్రయ విషయములకు అనుకూలమైన రోజు.

23 – ప్రయోజనం చేకూర్చే దూరప్రాంత లేఖలకు మంచిరోజు.

24 – కాలయాపన చేయడానికి, అందుకు అవసరమైన వ్యూహరచనకు అనుకూలమైన రోజు.

25 – ఫిర్యాదు, అర్జీలు, పునః పరిశీలనకై లేఖలు మొదలైన వాటికి అనుకూలమైన రోజు.

26 – కార్యక్రమాలు మీ నిర్ణయాలు సక్రమంగా అమలు జరిగేవిధంగా జాగ్రత్త వహించడానికి అనుకూలమైన రోజు.

27 – వివాదాస్పద విషయాలకు దూరంగా వుండుట, నిర్ణయాలు తెలియజేయకపోవడం మంచిది.

28 – రాజకీయ నాయకులను కలవడానికి, ముఖ్యమైన చర్చలు జరుపడానికి మంచిరోజు.

29 – ప్రజాసమీకరణకు, ఉద్యమములకు, వాస్తవాలు తెలియజేసే ప్రజా చైతన్యం కలిగించడానికి మంచిరోజు.

30 – వైరివర్గాన్ని ఎండగట్టడానికి పరోక్షంగా మీ పరపతిని పెంచుకోవడానికి అనువైన రోజు.

## మే-2013

01 – ప్రభుత్వ సంబంధిత వ్యవహారాలలో న్యాయ పోరాటానికి, నోటీసులు పంపించడానికి మంచిరోజు.

02 – ఇష్టం లేని పనులు, ఒత్తిడివల్ల చేయవలసిన పనులు చేయడానికి అనుకూలమైనరోజు.

03 – ఋణాలకు సంబంధించిన వ్యవహారాల్లో అంతిమ నిర్ణయం చేయడానికి మంచిరోజు.

04 – ఆగిపోయిన కార్యక్రమాలు తిరిగి ప్రారంభించడానికి, పేలాలు, ధాన్యపు గింజలు పక్షులకు ఆహారంగా వేయడానికి.

05 – అన్యభాషలు నేర్చుకోవడానికి, మీ పట్టు నిలబెట్టుకోవడానికి, మాట నెగ్గించుకోవడానికి అనుకూలమైన రోజు.

06 – కుటుంబ విషయాలలో ఇతరుల జోక్యాన్ని అరికట్టడానికి అనుకూలమైన రోజు.

07 – స్త్రీలు, పిల్లలు, యూనియన్స్‌కు సంబంధించిన వ్యవహారాలు సానుకూలం చేసుకోవడానికి మంచిరోజు.

08 – దైనందిన కార్యక్రమాల సమయాలలో మార్పులు చేయడం మంచిది.

09 – పోయిన వస్తువులు, కాగితాలు తిరిగి సంపాదించే యత్నాలకు మంచిరోజు.

10 – ప్రయాణాలు వాయిదా వేయాల్సిన రోజు. మీ అభిప్రాయాలు స్పష్టంగా కఠినంగా తెలియజేయడం ద్వారా ప్రయోజనం.

11 – వాస్తవాలు పరిశీలించి న్యాయం చేయడానికి, ధర్మపోరాటానికి అనుకూలమైన రోజు.

12 – కొనుగోలు, తనఖా విడిపించుట, రాయబారానికి అనుకూలమైన రోజు.

13 – క్రమశిక్షణ పాటించుట, లిఖిత పూర్వక జలసంబంధిత విషయాలలో జాగ్రత్త వహించాల్సిన రోజు.

14 – రచన, సాంస్కృతిక కళా సంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.

15 – విద్యా సంబంధిత విషయాలకు, నిర్ణయాలకు వైద్యం, ఔషధాల మార్పునకు మంచిరోజు.

16 – ప్రభుత్వ సంబంధిత విషయాలకు, నిర్ణయాలకు మంచిరోజు.

17 – అనవసరమైన పత్రాలు, బిల్స్ మొదలగునవి రూపుమాపుటకు అనువైన రోజు.

18 – శుభకార్యచర్చలకు, ప్రకటనలు ఇచ్చుటకు అనుకూలమైన రోజు.

19 – పోటీపరీక్షలకు అప్లికేషన్స్ పంపడానికి, టెండర్స్ వేయడానికి అనుకూలమైనరోజు.

20 – ఉద్యోగంలో బదిలీ లేక స్థాన చలనానికి ఏదైనా ట్రాన్స్‌ఫర్ అడగడానికి అనుకూలమైన రోజు.

21 – స్థిర ఆస్తులకు సంబంధించిన నిర్ణయాలు ఆస్తుల విలువ అంచనా వేయుటకు మంచిరోజు.

22 – వాస్తవాలు గ్రహించటానికి అనుకూలమైన రోజు. ఆగ్రహం అదుపు చేసుకోవాల్సిన రోజు.



mulugu.com

23 – నిష్కారణ వేధింపుల నివారణకై పరిష్కార మార్గములు వెదకటానికి అనుకూలమైన రోజు.
24 – వైరి వర్గం స్పర్థలను మీకు అనుకూలంగా మలచుకోవడానికి మంచిరోజు.
25 – వీలునామాలు వంటివి వ్రాయించుకోవడానికి అనుకూలమైన రోజు.
26 – అధికారులతో మాట్లాడడానికి నష్టపోయిన సొమ్మును రాబట్టుకోవడానికి అనుకూలమైన రోజు.
27 – మీరు అనుకున్న సందేశం మీ బంధువర్గానికి పరోక్షంగా తెలియజేయుటకు మంచిరోజు.
28 – పరిచయం లేని ముఖ్యులను, సమాచారాలను చేరవేయడానికి మంచిరోజు.
29 – దైనందిన కార్యక్రమాలలో మార్పు వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చుట మంచిది.
30 – ఇష్టంలేని సిబ్బందికి ఉద్వాసన చెప్పడానికి మంచిరోజు.
31 – నిర్మొహమాటంగా మీ అభిప్రాయాలు అమలు చేయుమని సౌమ్యంగా చెప్పుటకు, మాట నెగ్గించుకొనుటకు మంచిరోజు.

## జూన్-2013

01 – శనైశ్చర గ్రహ పూజలకు అనుకూలమైన రోజు.
02 – ఆరోపణలను, ఇష్టంలేని విషయాలను ఖండించడానికి అనువైన రోజు.
03 – హనుమాన్ చాలీసా పఠించడానికి, రామకోటి లిఖించుటకు అనువైన రోజు.
04 – శ్రీ సుబ్రహ్మణ్య స్వామి క్షేత్ర సందర్శనం మంచిది.
05 – న్యాయపరమైన అంశాలు అనుకూలించడానికి విభిన్న కోణాలను పరిశీలించడానికి అనువైన రోజు.
06 – సమాజానికి మేలు చేసే అంశాలను చేపట్టడానికి అనువైన రోజు.
07 – సామూహిక హక్కుల పోరాటానికి అనుకూలమైన రోజు.
08 – భూమి, గృహ సంబంధమైన లావాదేవీలకు సంబంధించిన విషయాలను వాయిదా వేయవలసిన రోజు.
09 – విదేశీ వ్యవహారాలు, పాస్‌పోర్ట్, వీసాలకు అనుకూలమైన రోజు.
10 – శక్తి సామర్థ్యాలు కొంతమేరకు ప్రత్యర్థి వర్గానికి తెలియజెప్పడానికి అనుకూలమైన రోజు.
11 – పూల మొక్కలు, డెకరేషన్, అలంకార సామగ్రి వంటి విషయాలకు అనుకూలమైన రోజు.
12 – పొదుపు యత్నములు అమలు సమీక్షకు, మౌనంగా ఇతరులు చెప్పేది వినడానికి, అంతరంగిక నిర్ణయాలకు మంచిరోజు.
13 – మనసులో మాట నమ్మిన వారికి తెలియజేయడానికి వారి సహాయాన్ని అర్థించడానికి మంచిరోజు.
14 – తాత్కాలిక భాగస్వాములను చేర్చుకొనుటకు మంచిరోజు.
15 – వాగ్దానాలు చేయడానికి ముందు వాస్తవ పరిస్థితులను గ్రహించడానికి మంచిరోజు.
16 – పోటీ వర్గం బలహీనతలను తప్పిదాలను మరో పోటీ వర్గానికి తెలియజేయటానికి అనుకూలమైన రోజు.
17 – స్త్రీలలో విభేదాలు రూపుమాపుకొనడానికి మంచిరోజు.
18 – రాజకీయ వ్యాపారాలకు సంబంధించిన సమాలోచనలకు అంతరంగిక చర్చలకు మంచిరోజు.
19 – వ్యక్తిగత ప్రయోజనాలకు పలుకుబడి ఉపయోగించడానికి అనుకూలమైన రోజు.
20 – అధికారుల వద్ద రాజకీయ నాయకుల వద్ద మీ బలం, బలగాన్ని, తెలియజేయడానికి అనుకూలమైన రోజు.
21 – మీ కష్టాలను ఇబ్బందులను ఏకరువు పెట్టి, మీ ప్రయోజనాలు రక్షించుకోవడానికి అనుకూలమైన రోజు.
22 – అనుమానం వున్న పద్దులను, జమాఖర్చులను సరిచూసుకోవడానికి మంచిరోజు.
23 – తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవడానికి, జమాఖర్చులలో దుబారాలను అరికట్టే నిర్ణయాలు అమలు చేయడానికి మంచిరోజు.
24 – గుర్తింపు ఇవ్వని అధికారులతో ముఖాముఖి విషయం పరిష్కరించుకోవడానికి మంచిరోజు.
25 – చాడీలు-పితూరీలు చెపుతూ మీకు నష్టం కలిగిస్తున్న వారి మీద (నైతికంగా) ఒత్తిడిని తేవడానికి మంచిరోజు.
26 – అలవాట్లలో, ఆరోగ్య సూత్రాలలో మార్పులకు అనువైన రోజు.
27 – కొనుగోళ్లకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.
28 – అంతరంగిక సిబ్బందికి మనసులో వ్యూహం గురించి తెలియజేయడానికి మంచిరోజు.
29 – న్యాయపోరాటానికి అవినీతి విషయాలు వెలుగులోకి తేవడానికి అనుకూలమైన రోజు.
30 – లాభించని వ్యాపారాలు, గుర్తింపులేని సేవలపై నిర్ణయాలు అమలు చేయడానికి అనుకూలమైన రోజు.

## జూలై-2013

01 – వీసా ప్రయత్నాలకు, విదేశీ సంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.
02 – సాంకేతిక విద్య, నిపుణుల సలహాలు ఆచరించడానికి అనుకూలమైన రోజు.
03 – చిరకాలం గుర్తుండే మంచి పనులు, దాన ధర్మాలు చేయడానికి అనువైన రోజు.
04 – కరస్పాండెన్స్‌కు అనుకూలమైన రోజు. వాహన విషయాలలో, ప్రయాణాలలో జాగ్రత్త వహించాల్సిన రోజు.
05 – వస్తు భద్రత, ఆభరణాల భద్రత, ఇన్సూరెన్స్ మొదలగు విషయాలకు అనుకూలమైన రోజు.
06 – నిందలు, ఆరోపణలను తిప్పికొట్టడానికి మంచిరోజు.

mulugu.com

07 – మాటపూర్వక ఒప్పందాలకు, జలసంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.

08 – వైద్య సంబంధమైన విద్యలకు అందుకు సంబంధించిన అన్ని అంశాలకు అనుకూలమైన రోజు.

09 – వృద్ధులు, పెద్దలతో సయోధ్య కుదుర్చుకోవడానికి అనుకూలమైన రోజు.

10 – మంచి విషయాలను మరింత గొప్పగా చెప్పడానికి స్త్రీ అభిమానం పొందడానికి అనువైన రోజు.

11 – వైరివర్గం ఎత్తులను తెలుసుకోవడానికి మంచిరోజు.

12 – బహిరంగ ప్రకటనలకు మొండివాళ్ళకు చిట్టచివరిసారిగా చెప్పి చూడడానికి అనువైన రోజు.

13 – మీకు అంతుబట్టని విషయాలు ఇంకొకరికి అప్పగించడానికి మంచిరోజు.

14 – సుబ్రహ్మణ్యస్వామి వారికి పాలాభిషేకం చేయించండి.

15 – సహోదర వర్గం విషయాలకు, విషయ వ్యవహారాలకు అనువైన రోజు.

16 – ఇష్టంలేని బాధ్యతలు విరమించుకోవడానికి మంచిరోజు.

17 – రహస్య పద్దులకు, పంపకాలకు అనువైన రోజు.

18 – ప్రచారం కొరకు చేసే అన్ని ప్రయత్నాలకు మంచిరోజు.

19 – శ్రీమన్నారాయణ నామస్మరణ చేయండి.

20 – కలిసిరాని వ్యాపారాలు, వ్యవహారాల గురించి అంతిమ నిర్ణయం తీసుకోవడానికి మంచిరోజు.

21 – బంధువర్గం, సన్నిహిత వర్గంలో రావలసిన ఆర్థిక ప్రయోజనాలు రాబట్టుకోవడానికి మంచిరోజు.

22 – కళాసాంస్కృతిక వ్యవహారాలలో గుర్తింపు కొరకు యత్నాలు చేయుటకు అనుకూలమైన రోజు.

23 – రాయబారానికి, ఆకస్మిక నిర్ణయాలు అమలు చేయడానికి అనువైన రోజు.

24 – గురుపూజకు మంచిరోజు. వాగ్దానాలు, హోదాలు తీసుకోవడానికి అనుకూలమైన రోజు.

25 – ప్రభుత్వపరంగా ప్రయోజనం పొందే అన్ని విషయాలకు అనుకూలమైన రోజు.

26 – మీ అభిప్రాయాలు చెప్పకుండా దాటవేయండి. వనమూలికలకు సంబంధించిన వ్యవహారాలకు మంచిరోజు.

27 – గోపూజకు మంచిది. అలంకారం చేయుట శుభప్రదమైన రోజు.

28 – నమ్మకద్రోహం చేసిన వాళ్ళపై కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి ఇతర వర్గంలో బేదాభిప్రాయాలను అనుకూలంగా మలచుకోవడానికి మంచిరోజు.

29 – స్త్రీలు పిల్లల విషయమై అధికారుల సహాయం అర్థించడానికి మంచిరోజు.

30 – నూతన వస్తువులు కొనుగోలు చేయడానికి మంచిరోజు.

31 – ఆర్థికపరమైన అంశాలకు, ఋణాలకు నూతన బ్యాంకు ఖాతాల ప్రారంభానికి అనుకూలమైన రోజు.

## ఆగష్టు-2013

01 – మీ వర్గాన్ని బలోపేతం చేసుకోవడానికి, జారిపోయే వర్గాన్ని చేజారకుండా చూసుకోవడానికి అనుకూలమైన రోజు.

02 – మీ సహనం నశించకుండా ఓర్పు వహించండి. మిమ్మల్ని మాట్లాడించడానికి తద్వారా ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నాలు చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త.

03 – మీరు వాయిదా వేసే నిర్ణయాలకు పట్టే సమయం ఖచ్చితంగా తెలియజేయడానికి మంచిరోజు.

04 – సాంస్కృతిక, రాజకీయ జలసంబంధిత విషయాలలో ఒక్కదాన్ని ఎన్నుకుని ఆ పనులు చేపట్టడానికి అనువైన రోజు.

05 – ముఖ్యమైనవి, ముఖ్యంకాని పనులు ఏమిటో స్పష్టంగా మీరు తెలుసుకుని కార్యాచరణకు ఉపక్రమించడానికి మంచిరోజు.

06 – దైవకార్యాలకు కష్టతరమైన పనులు సాధించడానికి అనుకూలమైన రోజు.

07 – వివాదాస్పద విషయాలలో ముందుండవద్దు. తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు.

08 – అన్ని విషయాలు చక్కగా చదివి అర్థం చేసుకోండి. అనుకున్నవి ఆర్భాటం లేకుండా అమలు చేయండి.

09 – చర్చలు ఫలిస్తాయి. ఆర్థికపరమైన వాగ్దానాలు తీసుకోండి. మీరు ఆర్థిక వాగ్దానాలు వాయిదా వేయండి.

10 – కుటుంబ పురోగతికై అన్నిరకాల ముఖ్యకార్యక్రమాల చర్చలు, ప్రయత్నాలు పలుకుబడి వినియోగానికి మంచిరోజు.

11 – సౌకర్యాల పెంపుకై అభ్యర్థనకు అనుకూలమైన రోజు.

12 – అనుకూలమైన అవకాశాలపై నిర్ణయాలకు నూతన అగ్రిమెంట్స్‌కు భాగస్వామ్యంలో మీ ప్రయోజనాలు పెంచుకునే యత్నాలకు అనుకూలమైన రోజు.

13 – అధికార స్థానాల్లో ఉన్న స్త్రీలకు అర్జీలు, విజ్ఞప్తులు ఇచ్చుటకు అనుకూలమైన రోజు.

14 – బొగ్గు గనులు, వనమూలికలు మొదలగు వ్యాపార విషయాలకు మంచిరోజు.

15 – మీకు నచ్చిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని అదే బాటలో కార్యక్రమ సాఫల్యాలు సాధించుటకు మంచిరోజు.

16 – వరలక్ష్మీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించండి.

17 – ముఖ్య కార్యాలు, వ్యవహారాల్లో నిర్ణయాలు చేయడానికి మంచిరోజు. లిఖితపూర్వకంగా చేయడానికి మంచిది కాదు.

mulugu.com

18 – మధ్యవర్తుల మాటలు తిలకించుట, లోపాలు గుర్తించి సందర్భం వచ్చినప్పుడు ఉపయోగించుకునే విధంగా గుర్తుంచుకోండి.

19 – దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలమైన రోజు.

20 – పని దొంగలను, అబద్ధాలతో కాలం వెళ్ళదీసే వాళ్లను గమనించి మందలించడానికి, దారిన పెట్టడానికి మంచిరోజు.

21 – నచ్చచెప్పడానికి, సయోధ్య కుదిర్చే ప్రయత్నాలకు వైద్యపరీక్షలకు మంచిరోజు.

22 – వాయిదా వేసిన ముఖ్యకార్యాలు అమలు చేసే ఆలోచనకు మంచిరోజు. ఎవర్ని సంప్రదించాలో నిర్ణయించడానికి మంచిది.

23 – బంధుమిత్రుల పురోగతికి సంబంధించి సమాచారం సేకరించడానికి మంచిరోజు.

24 – ఇష్టంలేని వ్యక్తులు, నష్టం, అప్రదిష్ట కలిగించే వ్యక్తులను దూరంగా ఉంచడానికి ఉద్వాసన చెప్పడానికి మంచి రోజు.

25 – ఋణం ఇవ్వడం చేయదగినది కాదు, వివాదాస్పద వ్యవహారాలను మరింత జటిలం చేయక, స్వయంగా పరిష్కారానికి చొరవ చూపడానికి మంచిరోజు.

26 – కొనుగోళ్ళకు మంచిది కాదు. అమ్ముడుపోని వాటిని అమ్మకానికై యత్నాలకు మంచిరోజు.

27 – ఆరోగ్య సంబంధమైన, ఔషధ సంబంధమైన విషయాలకు మంచిరోజు.

28 – శ్రీకృష్ణుడిని అర్చించుటకు గీతాపారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేయడానికి అత్యుత్తమమైన రోజు.

29 – అదనపు ఆదాయ మార్గాల అన్వేషణకు, ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

30 – విద్యా సంబంధిత, విజ్ఞాన సంబంధిత విషయాలకు అనుకూలం. రచనలకు అనుకూలమైన రోజు.

31 – సక్రమంగా వున్న వ్యవహారాలను చెడగొడుతున్న వారిని దారిలో పెట్టడానికి అనుకూలమైన రోజు.

## సెప్టెంబరు-2013

01 – వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకునే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

02 – నూతన గ్రంథ వ్యాస, కళా సాంస్కృతిక విద్యా సంబంధిత విషయాలకు అనుకూలమైన రోజు.

03 – ఉపయోగపడే ప్రయోగాలు, రాయబారాలకు అనుకూలమైన రోజు.

04 – జలసంబంధిత విషయాలకు అనుకూలం,వాహన మార్పుకు ఈరోజు మంచిరోజు కాదు.

05 – పూజ్యులను, గురువులను సత్కరించవలసిన రోజు.

06 – మీ కార్యక్రమాలు గోప్యంగా వుంచుటకు మంచిరోజు.

07 – ఏకాంతమైన ఆలోచనలకు వ్యక్తిగత పరిశీలనకు మంచిరోజు.

08 – సహచరులను, సిబ్బందిని కార్యోన్ముఖులను చేయుటకు మంచిరోజు.

09 – " అన్ని కార్యక్రమములు, విజయవంతము కావాలి " అని శుభసంకల్పముతో గణపతిని పూజించుటకు మంచిది. మంత్రోపదేశము ఉన్న వారు గణపతి చతురావృత్తి తర్పణ చేయవలెను.

10 – వాగ్దానం తీసుకొనుటకు మీరు ఇతరులకు ఇచ్చిన మాటను నమ్మించుటకు అనుకూలమైన రోజు.

11 – వివాదాస్పద వ్యక్తుల కార్యకలాపాలు తెలుసుకొనుటకు మంచిరోజు.

12 – సన్నిహితుల సేవక బృందం బాగోగులు తెలుసుకొనుటకు మంచిరోజు.

13 – పొదుపు యత్నాల అమలుకు ఆర్థిక పత్రాల కొనుగోళ్ళకు మంచిరోజు.

14 – నిపుణుల సలహాలతో ప్రకటనలు ఇవ్వడానికి అనుకూలమైన రోజు.

15 – జనాకర్షక సామగ్రి కొనుటకు, డెకరేషన్ ప్రారంభానికి అనుకూలమైన రోజు.

16 – వివాదంలో ఉన్నటువంటి ఆస్తుల కొనుగోలు ప్రయత్నాలకు మంచిరోజు.

17 – జ్యోతిష్యం, వాస్తు ఇతర భాషలు నేర్చుకునే ప్రయత్నాలకు మంచిరోజు.

18 – కార్యవిజయం కొరకు హనుమద్ అర్చన చేయుటకు మంచిరోజు.

**సెప్టెంబరు 19 మహాలయా పక్షాలు ప్రారంభం. సెప్టెంబరు 19 నుండి అక్టోబరు 5వ తేదీ మహాలయా అమావాస్య వరకు శాస్త్ర పరంగా సూచనలు చేసే స్వేచ్ఛ లేదు. దేశ శాంతికి, ప్రపంచ శాంతికి, దైవ ప్రార్థనలు చేయడానికి సమయం కేటాయించండి.**

## అక్టోబరు-2013

05 – కనకదుర్గ పారాయణ చండీహోమం చేయుటకు ఉత్తమమైన రోజు.

06 – ముఖ్య వ్యవహారాలు త్వరితగతిన పూర్తి చేయడం వల్ల మేలు కలుగుతుంది.

07 – కార్యక్రమాల్ని ఉత్తరోత్తర క్రమంగా నడిపే ప్రత్యామ్నాయ వ్యక్తులను ఎంచుకోవడానికి మంచిరోజు.

08 – మనోబలం కొరకు దైవప్రార్థనలు చేయదగిన రోజు.

09 – ముఖ్యనిర్ణయాలు వద్దు. మనోబలం వీలైనంత ఎక్కువగా పెంచుకోవడానికి దైవ ప్రార్థన ఉత్తమం.

10 – నూతన గ్రంథాలను పరిశీలించండి. మనస్సుకు ఆహ్లాదం ఉపయుక్తమైన విషయాలు గ్రహిస్తారు.



mulugu.com

11 – శక్తిహోమం సహస్రకుంకుమార్చనకు లక్ష కుంకుమార్చనకు ఉత్తమం.

12 – వాగ్దాన భంగం చేసిన వ్యక్తులకు మరో బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేయుటకు అనువైన దినం.

13 – ముఖ్యమైన పనులు ఎవరి ద్వారా చక్కదిద్దాలో ఆలోచన చేసి తగిన వ్యక్తులకు కార్యక్రమాలు అప్పగించుకోవడానికి అనుకూలమైన రోజు.

14 – శ్రీ భద్రకాళీ, కనకదుర్గ అమ్మవారి పూజకు ఉత్తమమైన రోజు.

15 – వృద్ధుల పెద్దల సహాయంతో ముఖ్య విషయాలు నెరవేర్చుకోవడానికి మంచిరోజు.

16 – మర్యాదపూర్వక కలయికకు, లేఖలకు మంచిది. మనసులోని విషయాన్ని, అసంతృప్తిని, కోపాన్ని వ్యక్తం చేయవద్దు.

17 – కాదని వదిలేసిన పనులను విజయవంతంగా చేయడానికి అనువైన రోజు.

18 – అమ్మకం చర్చలు వాయిదా వేయండి. కొనుగోలు వైపు మొగ్గు చూపండి.

19 – నూతన నిర్ణయాలకు అన్ని ముఖ్యమైన అంశాలకు వ్యాపారం, విద్య మొదలగువాటికి అనుకూలమైన రోజు.

20 – శ్రీశైవ సంబంధిత విశేష కార్యాలకు, విష్ణు సహస్రనామ పారాయణకు మంచిరోజు.

21 – నిత్యదైనందిన కార్యాలకు రాత్రి ప్రయాణం చేయదగినది కాదు.

22 – స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు.

23 – ప్రభుత్వ చట్టపరమైన ఇబ్బందులు, కాగితాలు మొదలైన వాటిని వదిలించుకోవడానికి, మాతృసంబంధిత బంధువుతో చర్చలకు మంచిది.

24 – మీ పరోక్షంలో మీ నేరాలు చెబుతున్న వారిని గమనించగలుగుతారు.

25 – ఆదాయపన్ను, వాణిజ్యపన్నుల విషయంలో అధిక జాగ్రత్త లాభించురోజు.

26 – కొనుగోలు, రిజిస్ట్రేషన్ చర్చలకు ఆర్థిక పత్రాల అంశంపై తుది నిర్ణయానికి మంచిరోజు.

27 – శుభకార్య చర్చలకు, వ్యవహారాలకు ఆర్థిక సహాయం గూర్చి ప్రయత్నాలకు మంచిరోజు.

28 – మరిచిపోయిన మంచి విషయాలు గుర్తుకు తెచ్చుకోండి. ఉపయుక్తమైన ఆలోచన తడుతుంది.

29 – వివాదాస్పద వ్యక్తులకు, మంచి మాటలు చెప్పి మీ దారికి తెచ్చుకోవడానికి చెడ్డమాటలు తిప్పికొట్టడానికి అనుకూలమైన రోజు.

30 – నమ్మకస్తులయిన ఆంతరంగిక వర్గానికి ముఖ్య కార్యభారం అప్పజెప్పడానికి వాగ్దానాలు గుర్తు చేసి ఇతరుల ద్వారా ప్రయోజనాలు సాధించుకోవడానికి మంచిరోజు.

## నవంబరు-2013

01 – నష్టమును కలుగజేస్తున్న వ్యక్తుల స్నేహమును పరిచయమును వదులుకోవడానికి మంచిరోజు.

02 – స్థిరాస్తుల కొనుగోలు అమ్మకపు చర్చలకు మంచిరోజు.

03 – అర్ధరాత్రి ధనలక్ష్మీ పూజ చేయండి, ఆరావళి కుంకుమతో పూజ విశేషం.

04 – వృత్తిపరమైన అభివృద్ధికై పలుకుబడి ఉపయోగించుటకు అనుకూలమైన రోజు.

05 – క్రమబద్ధమైన శివార్చన ప్రారంభానికి మంచిరోజు.

06 – చిన్నారుల పేర్లను నిర్ణయించుటకు, గృహమును అలంకరించుటకు సుదినము.

07 – ఏ నిందలకు బెదరవలదు. స్నేహితుల, భాగస్వాముల యొక్క విమర్శలను-శ్రద్ధగా వినుటకు, గుర్తుంచుకొను యత్నములకు మంచిరోజు.

08 – ఇన్సూరెన్స్ వంటి పత్రములను సరిచూసుకొనుటకు వాహనముల కండిషన్స్ చెక్ చేయించుకొనుటకు మంచిరోజు.

09 – శారీరక సౌందర్య పోషణకు, అలంకరణకు, వస్త్రములను, నిత్యము ఉపయోగించుకునే వస్తువులను బహుమతిగా ఇచ్చుటకు మంచిరోజు.

10 – కొనుగోలుకు సలహాలనిచ్చుటకు కొద్దిపాటి విలువైన వస్తువులను ఖరీదు చేయుటకు మంచిరోజు.

11 – సువర్ణజలం, బిల్వజలం, గంగాజలంతో శివార్చన, రుద్రాభిషేకం విశేషఫలం.

12 – వాగ్దానం భంగం చేసిన వ్యక్తులకు వారి బాధ్యతను, ఇచ్చిన మాటను గుర్తు చేయుటకు అనువైన రోజు.

13 – నూతన అకౌంట్స్ ప్రారంభించుటకు మంచి రోజు.

14 – స్త్రీలు పిల్లల విషయమై అధికారుల సహాయం అర్థించడానికి మంచిరోజు.

15 – వివాదాస్పద విషయాలను సామరస్యముగా పరిష్కరించుకునే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

16 – ఎల్లవేళలా సలహాలను తీసుకునే వారివద్ద కాకుండా మరొక నిపుణుని సలహాలను తీసుకొనుటకు మంచిరోజు.

17 – చెరుకురసంతో రుద్రాభిషేకానికి ఉత్తమమైన రోజు.సత్యన్నారాయణ స్వామివారి వ్రతం చేయుటకు విశేషమైన రోజు, అన్నవరంలో స్వామిని దర్శించండి.

18 – నిలిపివేసిన విద్యాకళాసంబంధమైన వాటిని పునః ప్రారంభించుటకు శుభ దినము.

19– కొనుగోలుకు, రిజిస్ట్రేషన్‌లకు పనికిరాని రోజు.

20 – ఈవేళ యోచన చేసి మరచిపోయిన విషయములను జ్ఞప్తికి తెచ్చుకోండి మేలు జరుగుతుంది.

21 – వాగ్దాన భంగము చేసిన వ్యక్తులకు, వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేయుటకు అనువైన దినము.

22 – కరస్పాండెన్స్‌కు అనుకూలమైన రోజు. వాహన విషయంలో ప్రయాణాలలో జాగ్రత్త వహించాల్సిన రోజు.

23 – ముఖ్యమైనవి, ముఖ్యం కాని పనులు ఏమిటో స్పష్టంగా తెలుసుకొని కార్యాచరణకు ఉపక్రమించడానికి మంచిరోజు.

mulugu.com

24 – లెక్కల పుస్తకములను భద్రపరచుకొనుటకు, బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపము పరిశీలించి కనుగొనుటకు, పాస్‌బుక్‌ను పరిశీలించుటకు అనుమానముగా ఉన్న విషయములను గుర్తుంచుకొనుటకు మంచిరోజు.

25 – మీ శక్తికి మించిన పనిని చేయుటకు మరొకరి సలహా తీసుకొనుటకు లేదా కలుపుకొనుటకు మీ దురలవాటుకు దూరంగా ఉండుటకు చెప్పదగిన రోజు.

26 – వాహన, భూమి సంబంధిత వ్యవహారాలు ఈ రోజు వద్దు.

27 – ప్రయాణముల విషయమై దేశ కాలమాన పరిస్థితులను పరిశీలించి నిర్ణయములు చేయుటకు మంచిరోజు.

28 – మానసిక ఉల్లాసములను కలిగించే కార్యక్రమములను చేయుటకు ప్రధానముగా మనసును సంతోషము వైపునకు మళ్ళించుటకు అనువైన రోజు.

29 – స్త్రీలతో చర్చించవలసిన విషయాలకు, ఉపవాస వ్రతమును పాటించుటకు, ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేయుటకు మంచిరోజు.

30 – ప్రమాదములకు అవకాశము ఉండే అంశముల పట్ల జాగ్రత్తలు పాటించాలి. స్త్రీలు దైనందిన కార్యములలో కాస్త జాగ్రత్త వహించవలసిన రోజు.

## డిసెంబరు-2013

01 – స్త్రీలకు సంబంధించిన వ్యవహారాలు, రాజకీయ నిర్ణయాలకు వ్యూహరచనకు అనుకూలం.

02 – స్థిరాస్తుల కొనుగోలు, అమ్మకపు చర్చలకు మంచిరోజు.

03 – వీసా, పాస్‌పోర్ట్, సెల్‌ఫోన్స్, షుగర్ కార్డులు, రేషన్‌కార్డుల సర్టిఫికెట్స్ కొరకు యత్నములు చేయుటకు మంచిరోజు.

04 – నష్టమును కలిగిస్తున్న వ్యక్తుల స్నేహమును పరిచయమును వదులుకొనుటకు మంచిరోజు.

05 – వృత్తిపరమైన అభివృద్ధికై పలుకుబడిని ఉపయోగించుటకు అనువైన రోజు.

06 – వృద్ధులు, పెద్దలతో సయోధ్య కుదుర్చుకోవడానికి అనుకూలమైన రోజు.

07 – ఔషధాలను సేవించుటకు, ఆరోగ్యం కొరకు జాగ్రత్త వహించుటకు మంచిరోజు.

08 – సుబ్రహ్మణ్యస్వామి పూజకు విశేషమైన రోజు. నాగదేవతారాధన మంచి ఫలితాల నిచ్చే పర్వదినం.

09 – ఆభరణాలు, అలంకరణలకు సంబంధించిన వస్తువులు కొనుగోలు చేయుటకు మంచిరోజు.

10 – లిఖితపూర్వకంగా చేయడానికి మంచిది కాదు. పెళ్ళి చూపులు లిఖితపూర్వక ఒప్పందాలు వద్దు. వాహన మార్పుకు ఈరోజు మంచిరోజు కాదు. కాలభైరవ తంత్రం పఠించండి.

11 – ఏదైనా కొనుగోలు చేయుటకు ముందు మేలైన ఒప్పందాలకు, చౌకగా అన్ని అవకాశములను పరిశీలించుటకు మంచిరోజు.

12 – అంతంతమాత్రముగా వున్న సంబంధములను మీరు త్రుంచకుండా నిలబెట్టుకునే యత్నములకు మంచిరోజు.

13 – నీటి సంబంధితమైన విషయములలో గత చేదు అనుభవములను అధిగమించు ప్రయత్నములకు సుదినమే.

14 – దేశశ్రేయస్సు, పాలకుల శ్రేయస్సు కొరకు మరియు జల, వాయు సంబంధిత ఉపద్రవముల నశింపు జరుగుటకై మంచిరోజు.

15 – శారీరక సౌందర్యం కొరకు ఆకర్షణ, ఆరోగ్యాభివృద్ధి కలిగించు చిట్కాలను ఉపయోగించుటకు మంచిరోజు.

16 – గణిత శాస్త్రానికి సంబంధించిన విషయాలు నిర్ణయించుకొనుటకు మంచిరోజు.

17 – సుబ్రహ్మణ్యస్వామిని అర్చించి ముఖ్యకార్యాలు ప్రారంభించండి శుభప్రదం.

18 – సర్ప సంబంధిత సమస్త దోష నివారణ యత్నములకు మంచిరోజు.

19 – అన్ని శుభకార్యాలను మొదలు పెట్టుటకు మంచిరోజు.

20 – మన దేశమునకు దిగువ భాగములో ఉన్న దేశముల వారికి ఖండముల వారికి లేఖలను వ్రాయుటకు టెలిఫోన్‌లో సంభాషించుటకు మంచిరోజు.

21 – ఒకరి వస్తువులను మరొకరు వాడు కొనుట ద్వారా స్పర్థలు రాకుండా సమస్త జాగ్రత్తలు వహించుటకు మంచిరోజు.

22 – దేవదారు లేక మీ జాతకాన్ని అనుసరించి సూచించబడిన గణపతిని పూజించడానికి అనువైన రోజు.

23 – రహస్య చర్చలు సాగించుటకు, స్వయం ఉనికిని రక్షించుకొనుటకు, కాపాడుకొనుటకై వ్యూహమును నిర్ణయించుటకు మంచిరోజు.

24 – మంచి విషయాలను మరింత గొప్పగా చెప్పడానికి స్త్రీ అభిమానం పొందడానికి మంచిరోజు.

25 – జనాకర్షణ వస్తువులు కొనుటకు, డెకరేషన్ చేయుటకు మంచిరోజు.

26 – ఆరోగ్యమును నిర్లక్ష్యము చేస్తున్నట్టి వారిని సక్రమ మార్గములో పెట్టుటకు, వైద్య విధానము అమలు చేయుటకు మంచిరోజు.

27 – కరెంట్ పనిముట్లు, ఎలక్ట్రానిక్ సామగ్రిని మరియు ఇతరులకు సంబంధించి మీ వద్దనున్న వస్తువుల పట్ల జాగ్రత్త వహించడానికి మంచిరోజు.

28 – రాయబారానికి, ఆకస్మిక నిర్ణయాలు అమలు చేయడానికి మంచిరోజు.

29 – చెట్లను, వృక్షములను పెంచుకొనుటకు, నాటుటకు మంచిరోజు.

30 – పెద్దల, ఆధ్యాత్మిక గురువుల ఆశీర్వాదం తీసుకొనుటకు మంచిరోజు.

31 – వాగ్దానములను తీసుకొనుటకు, మీరు మాటను ఇచ్చి నమ్మించుటకు మంచిరోజు.


mulugu.com

## జనవరి-2014

01 – క్రమశిక్షణ, ఆర్థిక క్రమశిక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకొనుటకు మంచిరోజు.
02 – ఆరోగ్య రక్షణకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణతో కూడిన నిర్ణయములను అమలు చేయుటకు అనువైన రోజు.
03 – పత్రిక, పుస్తకములను చదువుట ద్వారా నూతన భవిష్యత్ ప్రణాళికలను నిర్ణయించడంలో ఉపయుక్తమైన రోజు.
04 – భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి మీరు తీసుకున్న నిర్ణయాలు ఆంతరంగికులతో చర్చించడానికి అనుకూలమైన రోజు.
05 – మీకు ఇష్టంలేని, నష్టం కలిగించే వ్యవహారాలు తెరదించడానికి, తిరస్కరించడానికి, కఠినమైన నిర్ణయాలు చేయుటకు మంచిరోజు.
06 – స్నేహితులు, సన్నిహితులు నడుపుతున్న వాహనాలలో ప్రయాణించకుండా ఉండుటకు మంచిరోజు.
07 – వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమును నూతన వ్యక్తులకు అప్పగించుటకు మంచిరోజు.
08 – లెక్కలలో అంతుబట్టని విషయముల కీలకమును కనుగొనుటకు మంచిరోజు.
09 – రాయబారాలు పంపుటకు సంధిని కుదుర్చుకొనుటకు అనువైన రోజు.
10 – బీదవారికి సహాయము చేయుటకు మంచిరోజు.
11 – వైకుంఠ ఉత్తరద్వార దర్శనం మంచిది, విష్ణు ఆలయాన్ని దర్శించండి.
12 – చేయవలసిన మంచి కార్యాల కార్యాచరణ లిఖిత రూపకంగా ఉంచడానికి మంచిరోజు.
13 – భోగి సంప్రదాయ కార్యక్రమాలు చేయండి.
14 – మకర సంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం.
15 – వీసా ప్రయత్నాలకు, విదేశీ వ్యవహారాలను చర్చించుకొనుటకు మంచిరోజు.
16 – విలాసవంతమైన వస్తు సామగ్రి కొనుటకు అనువైన రోజు.
17 – స్త్రీల కలహముల వలన ఇరుకులో పడే యత్నముల నుండి తప్పుకొనుటకు మంచిరోజు.
18 – స్థిరాస్తులు – మరొకరి పేరు మీద బదిలీ చేయుటకు, సంతకములకు, సంప్రదింపులకు మంచిరోజు.
19 – వివాదాస్పద విషయాలలో ముందుండవద్దు. తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు.
20 – మీ పరోక్షంలో మీ నేరాలు చెబుతున్న వారిని గమనించగలుగుటకు మంచిరోజు.
21 – నిర్మాణ వ్యవహారాలను సరిచేసుకొనుటకు మీ ఆలోచనా విధానమును పత్రాలపై పెట్టుబడులకు అనుకూలమైనరోజు.
22 – కోర్టు వ్యవహారాలు, మధ్యవర్తులద్వారా బయట పరిష్కరించుకొనుటకు మంచిరోజు.
23 – బదిలీల కొరకు అర్జీలు పెట్టుటకు, స్థానభ్రంశమునకు ప్రయత్నాలు చేయుటకు మంచిరోజు.
24 – గతంలో ప్రయత్నించి వదిలివేసిన ఉద్యోగావకాశాల కొరకు ప్రయత్నించుటకు, నిరుద్యోగులు ఉద్యోగం కొరకు ప్రయత్నించుటకు మంచిరోజు.
25 – జరుగుతున్న అన్యాయమును, మీకు నమ్మశక్యం గాని విషయాలు తెలియజేయుటకు అనుకూలమైన రోజు.
26 – సామూహిక, సమాజ కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయుటకు మంచిది.
27 – అన్నదమ్ములతో భాగస్వామ్య విభేదాలను పరిష్కరించుకొనుటకు, విషయాలు స్పష్టంగా మాట్లాడుకొనుటకు మంచిరోజు.
28 – నష్టము కలిగించు దురలవాట్లను మానివేయు యత్నములకు అనుకూలమైన రోజు.
29 – వ్యవసాయపరమైన ఉత్పత్తులను, ఎగుమతి దిగుమతి చేయుటకు శుభదినము.
30 – వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలను చర్చించుకొనుటకు మంచిరోజు.
31 – స్వల్పకాలికమైన విద్యాకోర్స్‌లను, పరభాషలను నేర్చుకొనుటకు మంచిరోజు.

## ఫిబ్రవరి-2014

01 – ఉద్యోగం కొరకు ఇతరదేశాల ప్రయాణ యత్నాలకు అనుకూలం.
02 – ప్రశాంత వాతావరణము ఏర్పరచుకొనుటకు ఏకాంతమైన ఆలోచన పరిశీలనకు మంచిరోజు.
03 – చెక్‌లను, డి.డిలను అన్నిరకాల అప్లికేషన్‌లను జత చేయుటకు మంచిరోజు.
04 – ప్రభుత్వపరమైనట్టి చిక్కులు ఏవీ రాకుండా జాగ్రత్త వహించుటకు మంచిరోజు.
05 – మీ దైనందిన కార్యక్రమాలను గోప్యంగా ఉంచుటకు మంచిరోజు.
06 – కీర్తి ప్రతిష్ఠల గురించి ప్రయత్నించుటకు మంచిరోజు.
07 – వాహన సంబంధిత లాభనష్టాలకు, సంబంధించి బేరీజు వేసుకొనుటకు మంచిరోజు.
08 – న్యాయపరమైన అంశాలు అనుకూలించడానికి విభిన్న కోణాలను పరిశీలించడానికి అనువైన రోజు.
09 – సామూహిక, హక్కుల పోరాటానికి మంచిరోజు.
10 – అనవసరమైన వ్యక్తుల దగ్గర మీ కార్యక్రమాలు గుప్తంగా వుంచుటకు మంచిరోజు.
11 – విదేశీ కరెన్సీల యొక్క వ్యవహార చర్చలు చేయుటకు మంచిరోజు.
12 – ప్రపంచశాంతికై దైవాన్ని ప్రార్థించుటకు మంచిరోజు.
13 – వృత్తి, ఉద్యోగ, వ్యాపారములలో గల సమస్యలకు పరిష్కారములను వెతుకుటకు అనుకూలమైన రోజు.
14 – స్నేహాలను వృద్ధిపరచుకొనుటకు, నూతన పరిచయాలను ఏర్పరచుకోవడానికి మంచిరోజు.
15 – అధికారుల వద్ద, రాజకీయ నాయకుల వద్ద మీ బలం, బలగాన్ని తెలియజెప్పడానికి అనుకూలమైన రోజు.
16 – మీ కష్టాలను ఇబ్బందులను ఏకరువు పెట్టి, మీ ప్రయోజనాలు రక్షించుకోవడానికి అనుకూలమైన రోజు.

mulugu.com

**17** – సమాజానికి మేలు కలుగజేసే కార్యక్రమాలను ప్రారంభించుటకు మంచిరోజు.

**18** – పరిచయములేని వ్యక్తులకు సమాచారం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను చెప్పుటకు మంచిరోజు.

**19** – సంకుచిత ప్రవర్తన వలన ఏర్పడే దుష్ఫలితములను వివరించుటకు మంచిది.

**20** – సమాజ శ్రేయస్సు కొరకు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టుటకు శుభదినం.

**21** – స్త్రీలకు సంబంధించిన విషయములు, స్పెక్యులేషన్ విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోండి.

**22** – ఆర్థికపరమైనట్టి లావాదేవీలకు, లెక్కలకు, టాక్సలకు సంబంధించినట్టి విషయములను పరిష్కరించుటకు మంచిరోజు.

**23** – ధనప్రాప్తికి అధికార సౌఖ్యానికి అత్యున్నత ఫలితాల కొరకు నూతన ప్రయత్నాలు చేయుటకు మంచిరోజు.

**24** – నూతన ప్రణాళికను అనుసరించి కలిసి పనిచేసే వాళ్ళను ఎంచుకొనుటకు మంచిరోజు.

**25** – ఉపయుక్తమైన చిన్నచిన్న వస్తువులను కొనుటకు, చిన్నచిన్న వస్తువులను బహుమతిగా నిచ్చుటకు మంచిరోజు.

**26** – అమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు ఇవ్వడానికి మంచిరోజు.

**27** – ఉపవాసాది వ్రతాచరణతో శైవ సంబంధిత, క్రతువులతో జాగరణ చేయాల్సిన రోజు. లక్షబిల్వార్చనకు, రుద్రాభిషేకము చేయించుటకు ముఖ్యమైన రోజు. మహాపాశుపత హోమం ఉత్తమం.

**28** – సంప్రదాయాలను పాటించటానికి, తల్లిదండ్రులకు, పెద్దలకు సంబంధించిన పనులు పరిశీలించటానికి మంచిరోజు.

## మార్చి-2014

**01** – ధనప్రాప్తికి, అధికార సౌఖ్యానికి అత్యున్నత ఫలితాలకోసం ప్రయత్నించుటకు మంచిరోజు.

**02** – ఫర్నీచర్, వుడ్ వర్కులకు సంబంధించిన వస్తువులను కొనుటకు మంచిరోజు.

**03** – ఆధ్యాత్మిక జిజ్ఞాస వస్తువులను దర్శించుటకు మంచిరోజు.

**04** – వివాదాస్పద విషయాలు, పరిశీలనకు వ్యాపార వ్యవహారాలకు అనుకూలమైన రోజు.

**05** – వృత్తి, ఉద్యోగాలపరంగా మీ స్థానం సుస్థిరం చేసుకొనుటకు మంచిరోజు.

**06** – శత్రువర్గంపై నిలుపదలచిన కార్యాలపై న్యాయపరమైన చర్యలు తీసుకొనుటకు వాటిని ప్రారంభించుటకు మంచిరోజు.

**07** – విభేదములతో అపోహలతో వున్న వ్యక్తులను దగ్గరికి చేర్చుకొనుటకు మంచిరోజు.

**08** – స్నేహితులతో లోపాలను సరిదిద్దుకొనుటకు, మంచిమార్గంలో నడిపించుటకు మంచిరోజు.

**09** – ప్రయోజనం చేకూర్చే దూరప్రాంతాలకు లేఖలు వ్రాయడానికి మంచిరోజు.

**10** – మీకు అందించిన సమాచారంలో నిజానిజాలు పరిశీలించుకోవడానికి సందేహాస్పదంగా ఉన్న వ్యవహారాల పునః పరిశీలనకు అనువైన రోజు.

**11** – ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టుటకు, పూజలు, వ్రతాలకు అవసరమైన వస్తు సామగ్రిని కొనుగోలు చేయుటకు మంచిరోజు.

**12** – సమాజానికి మేలుచేసే అంశాలను చేపట్టటానికి అనువైన రోజు. ప్రకృతి శాంతికై దైవ ప్రార్థనలు చేయండి.

**13** – న్యాయ పరమైన అంశాలు అనుకూలించడానికి విభిన్న కోణాలలో పరిశీలించడానికి అనువైన రోజు.

**14** – దైనందిన కార్యక్రమాలలో మార్పు చేసుకొని, వినోద కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చుట మంచిది.

**15** – బంధుమిత్రుల పురోగతికి సంబంధించిన సమాచారం సేకరించుటకు అనువైన రోజు.

**16** – వాహనాలు నడుపుటలో, ప్రయాణాలలో జాగ్రత్త వహించుటకు అనువైన రోజు.

**17** – మీ సహనం నశించకుండా ఓర్పు వహించండి. మిమ్మల్ని మాట్లాడించడానికి తద్వారా ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నాలు చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాల్సిన రోజు.

**18** – డాక్యుమెంట్స్ వ్రాయించుకొనడానికి అనుకూలమైన రోజు.

**19** – సిబ్బంది క్రమశిక్షణ విషయంలో మార్పులకు అనుకూలమైన రోజు.

**20** – ప్రభుత్వ, చట్టపరమైన ఇబ్బందులు, నోటీసులు, మొదలైనవి పరిష్కరించుకొనడానికి మంచిరోజు.

**21** – ముఖ్యమైన నిర్ణయాలు వద్దు, మీకు అందిన సమాచారం ఇచ్చిన వ్యక్తుల నిబద్ధతను పరిశీలించండి.

**22** – మనస్సులో మాట నమ్మిన వారికి తెలియజేయటానికి, వారి సహాయాన్ని అర్థించటానికి అనువైన రోజు.

**23** – రావాల్సిన ప్రయోజనాలకు, అందాల్సిన సొమ్ముకై ప్రయత్నాలు ముమ్మరం చేయుటకు అనువైనరోజు.

**24** – అమ్ముడుపోని వాటిని అమ్మడానికై యత్నాలకు మంచిరోజు.

**25** – పోటీ వర్గం బలహీనతలను తప్పిదాలను మరో పోటీ వర్గానికి తెలియజేయటానికి అనువైన రోజు.

**26** – మీరు పెట్టిన ఫిర్యాదులు, అర్జీలు, పునఃపరిశీలనకు, మీకు తగిన విధంగా న్యాయం జరుగుట కొరకు ప్రయత్నించుటకు అనువైన రోజు.

**27** – రహస్య పద్దులను, జమాఖర్చులను సరిచూసుకొనుటకు అనువైన రోజు.

**28** – బ్యాంక్ ఖాతాలకు, ఆర్థిక పరమైన లావాదేవీలకు అనుకూలమైన రోజు.

**29** – మీ పరోక్షంలో మీ పై నేరాలు చెబుతున్న వారిని గమనించి జాగ్రత్తలు తీసుకొనడానికి మంచిరోజు.

**30** – పరిచయం ఉన్న ముఖ్యులకు అవసరమైన సమాచారాన్ని చేరవేయడానికి మంచి రోజు.

**31** – శ్రీ జయనామ సంవత్సర ఉగాది సాంప్రదాయ కార్యక్రమాలు, నూతన వ్యవహారాల ప్రారంభం, ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకొనుటకు మంచి రోజు.



mulugu.com

శంభో మహాదేవ

# ద్వాదశ రాశుల వారికి యోగించే దశలు - యోగించని దశలు

## మేషరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈ రాశివారికి గురుమహర్దశ, రవి మహర్దశ, చంద్ర మహర్దశ, కుజ మహర్దశ యోగవంతమైన ఫలితాలను ఇస్తాయి. రాహుకేతువుల మహర్దశలు మధ్యస్త ఫలితాలను ఇస్తాయి. బుధమహర్దశ, శనిమహర్దశ, శుక్రమహర్దశ యోగించవు. అంటే ఈ దశలలో మంచిఫలితాలు రావు. మేషరాశి వారికి యోగించే గురుమహర్దశలో సమాజంలో పరపతి, గౌరవనీయమైన స్థానము, ఆర్థిక పరిస్థితి బాగుండుట, దానధర్మాలు చేయుట, సమాజంలో ఉన్నతమైన వ్యక్తిగా గుర్తింపు, కుటుంబ పురోగతి, పుత్ర సంతానప్రాప్తి, ఉద్యోగంలో స్థిరత్వం, అనువంశిక ఆస్తులు సంక్రమించుట, దురభ్యాసాలు లేని ఆధ్యాత్మిక జీవితం, అన్యభాషల యందు ప్రావీణ్యత, గ్రంథరచన మొదలయిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. ఇక ముఖ్యమైన కార్యక్రమాలను గురుమహర్దశలో ప్రారంభించుట మేషరాశి వారికి చెప్పదగిన సూచన. రవిమహర్దశలో ఈ రాశివారికి, ఆరోగ్య ప్రాప్తి, అధికార ప్రాప్తి, రాజకీయ నాయకులతో సాన్నిహిత్యము, ప్రభుత్వ సంబంధమైన కాంట్రాక్టులు లాభించుట, ప్రాధాన్యత కలిగిన పదవీ ప్రాప్తి, సంతాన పురోగతికై చేసే యత్నాలు ఫలించుట, మనోధైర్యం, శారీరక దారుఢ్యం, వాహన ప్రాప్తి, స్వగృహ యోగ్యత చేకూరతాయి. ఇక చంద్రమహర్దశలో నూతన వ్యాపారాలు అభివృద్ధి చెందుట, విలాసవంతమైన గృహ ప్రాప్తి. విద్యా సంబంధమైన విషయాలలో విశేషమైనటువంటి అభివృద్ధి, విదేశీయానం, క్రీడలలో రాణింపు, దేశవ్యాప్త గుర్తింపు, మృష్టాన్న భోజనము, సుఖవంతమైన గాఢనిద్ర, వైవాహిక సంబంధమైన విషయాలు ఫలించుట, స్త్రీ జనాకర్షణ ఏర్పడతాయి. ఇక ఈ రాశ్యాధిపతియైనటువంటి కుజ మహర్దశలో స్థిరాస్తుల అభివృద్ధి, సాంకేతిక విద్యలలో పురోగతి, పోటీలో విజయం సాధించుట, పోటీ పరీక్షలలో కూడా విజయప్రాప్తి, నిష్కారణ వైరము, స్నేహితులతో ఇబ్బందులు, న్యాయవాద వృత్తిలోను, వైద్యవృత్తిలోను ముఖ్యంగా శస్త్ర చికిత్సలు చేసే వైద్యరంగంలో రాణింపు, హోటల్, వ్యాపారం, ఆహార సంబంధమైన వ్యాపారాలు, చిన్న పిల్లలకు సంబంధించిన బొమ్మలు, వస్తువులు వారికి సంబంధించిన ఇతరత్రా చిరుతినుబండారాలు, పుస్తకాలు మొదలైనవి విక్రయించే వారికి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆయుధములు కలిగి ఉండుట, ఆయుధముల వ్యాపారము చేయుట సంప్రాప్తమవుతాయి. వాహన సంబంధమైన విషయాలలో జాగ్రత్తలు అవసరం. ఈ రాశి వారికి యోగ కారకుడు కానటువంటి బుధమహర్దశలో ఋణాలు, ఆరోగ్యం క్షీణించుట, సంపాదించిన ధనం వడ్డీకి చెల్లించుట, ముద్రణ, ప్రచురణ రంగాలలో ఆర్థికంగా దెబ్బతినుట, న్యాయంగా రావలసిన ఆస్తి పాస్తులు, కోర్టు వివాదాలలో చిక్కుకొనుట, నరఘోష, ధనం చేతిలో నిలబడకపోవుట, సంతానం మాట వినకపోవుట, సంఘంలో అప్రదిష్ఠ, ప్రతివారు నిష్కారణమైన శతృత్వాన్ని పెంచుకొనుట జరుగుతుంది. 17 సంవత్సరముల ఈ బుధమహర్దశ కాలాన్ని నెట్టుకు రావాలంటే కుటుంబంలోని వ్యక్తుల జాతకాలు కొంత బలవత్తరంగా ఉండాలి. బుధగ్రహ ప్రీత్యర్థం సుదర్శనహోమం చేయించాలి. నిత్యం విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణ చేయాలి. ఇక ఈ రాశికి యోగ కారకుడు కానటువంటి శుక్రమహర్దశలో ఆర్థిక నష్టం, వైవాహిక జీవితంలో ఇబ్బందులు, కళత్ర అనారోగ్యం, స్త్రీలవల్ల నష్టం, పరువు-ప్రతిష్ఠలు దెబ్బతినుట, దుర్వ్యసనాలు, వ్యాపారంలో భాగస్వాములు మోసం చేయుట, పెట్టుబడి పెట్టిన ధనం వెనక్కు రాకపోవుట, వ్యాపార నష్టం, మానసిక వత్తిడి, నిద్రలేమి, శృంగార సంబంధమైన ఇబ్బందులు, తత్సంబంధిత అనారోగ్యాలు, ఉద్యోగంలో ఒడిదుడుకులు సస్పెండ్ అగుట, అవినీతి నిరోధక శాఖ అధికారుల వలన ఇబ్బందులు, స్థిరాస్తి నష్టం, కళా సాంస్కృతిక రంగాల వల్ల, సినిమాలు తీయడం వల్ల నష్టం కలుగుతాయి. 20 యేళ్ళ ఈ శుక్రమహర్దశను నెట్టుకు రావడానికి, ఇంద్రాణి రూపుని మెడలో ధరించడం భృగుపాశుపత హోమం చేయించడం, నెలకు 30కిలోల ఉలవలు బాగు చేసినవి గోశాలలో సమర్పించడం చెప్పదగినవి. ఇక ఈ రాశివారికి యోగవంతం కానటువంటి శనిమహర్దశలో దైవానుగ్రహం సాధించటం చాలా ముఖ్యం ఇది మొట్టమొదటగా చెప్పదగిన సూచన. ఈ దశలో జీవనోపాధికి ఇబ్బందిపడుట, పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తి పాస్తులు కోల్పోవుట, మంచి అవకాశాలు చేతివరకు వచ్చి జారిపోవుట, ఫ్యాక్టరీలు, ఆటోమోబైల్స్, ట్రావెల్స్ వంటి వ్యాపారాలు చేసి నష్టపోవుట, వంశవృద్ధి లేకపోవుట, వృత్తి, ఉద్యోగాల పరంగా స్థానం నిలుపుకోవటానికి అధికంగా శ్రమించవలసి రావడం, నిందారోపణలు, చట్టపరమైన చిక్కులు, యాక్సిడెంట్లు, స్నేహితులు మోసం చేయుట మొదలయిన దుర్నిమిత్తమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. 19యేళ్ళ ఈ శనిమహర్దశ దుర్యోగాలను అధిగమించడానికి శనిత్రయోదశి రోజున శనికి తైలాభిషేకం చేయించుట, కాలభైరవ రూపు ధరించుట, నల్ల చీమలకు తేనెను ఆహారంగా సమర్పించుట, కాలభైరవ హోమం చేయించుట చెప్పదగినవి. ఇక ఈ రాశి వారికి కుజగ్రహ బలాన్ని అనుసరించి కేతు గ్రహము తన కేతుమహర్దశలో, శనిగ్రహ బలాన్ని అనుసరించి రాహువు తన రాహు మహర్దశలో ఫలితాలను ఇస్తారు. అయితే రాహుకేతు మహర్దశలో ఫలితాలు మధ్యస్తంగా ఉంటాయి. రాహుకేతువుల ప్రీతికి శ్రీకాళహస్తిలో రాహుకేతువుల పూజ చేయించుట, చండీహోమం చేయించుట చెప్పదగినది.

## వృషభరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈ రాశివారికి శని మహర్దశ, బుధ మహర్దశ, కుజ మహర్దశ, రవి మహర్దశ యోగవంతమైన ఫలితాలను ఇస్తాయి. గురుమహర్దశ, చంద్రమహర్దశ నూటికి డెబ్బైశాతం అనుకూల ఫలితాలను ఇస్తాయి. శుక్రుడు రాశికి రాశ్యాధిపతి అయినప్పటికీ చెప్పుకోదగిన స్థాయిలో అనుకూల ఫలితాలను ఇవ్వలేదు. ఈ రాశికి దైవరాశి అని పేరు. ఈ రాశికి రాజయోగ కారకుడైన శని మహర్దశలో పేదరికాన్ని జయించి ధనవంతులు అవుతారు. ఉన్నత విద్యలను అభ్యసిస్తారు. అధికారం

కలిగినటువంటి ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. ప్రజాకర్షణ ఏర్పడుతుంది. రాజకీయాలలో బాగా రాణిస్తారు. మేధావులుగా ప్రజా సేవకులుగా పేరు తెచ్చుకుంటారు. కుటుంబ బాధ్యతలు వివాహాది శుభకార్యాల వంటివి నెరవేరుస్తారు. సంతాన పురోగతి వల్ల పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. వంశపారంపర్య వృత్తి ఉద్యోగాలు, డాక్టర్లు, లాయర్లు మొదలయిన వృత్తులలో గొప్పగా రాణిస్తారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారు. కీళ్ళ సంబంధమైన అనారోగ్య బాధలు బాధిస్తాయి. ఇక బుధ మహర్దశలో గణిత విద్యలో మంచి నిపుణతను సాధిస్తారు. డాక్యుమెంట్సు పురాతన పత్రాలు ఉపయోగపడేవి ఏవైతే ఉంటాయో! అవి చేతికి అందుతాయి. సంతానం కలుగుతుంది. సంతానం కలిగిన తదుపరి ఆర్థిక అభివృద్ధి మరింత బాగుంటుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నత స్థానం లభిస్తుంది. ప్రభుత్వ సన్మానం, అవార్డులు, రివార్డులు లభిస్తాయి. గ్రంథరచన చేస్తారు. కళా సాహిత్య రంగాలలో కూడా మంచిగుర్తింపు లభిస్తుంది. ప్రధానంగా వాక్చాతుర్యంతో, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మీరు చేసే పనుల వల్ల మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. వృద్ధులకు, పిల్లలకు, స్త్రీలకు కుల, మత, వర్గ, విచక్షణ లేకుండా చేతనయిన సహాయం చేస్తారు. ముద్రణా, ప్రచురణా రంగాలలో రాణిస్తారు. ఆర్థికపరమైన వ్యవహారాలలో ఆర్థికపరమైన సలహాదారుగా రాణించగలుగుతారు. పూర్వార్జిత ఆస్తిపాస్తులు కలిసి వస్తాయి. ఈ రాశి వారికి కుజమహర్దశలో అనుకూలమైన ఫలితాలు, స్థిరాస్తులను విశేషంగా అభివృద్ధి చేసుకోగలుగుతారు. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. భార్య ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. ఆహార సంబంధమైనటువంటి వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యూహాలు ఫలిస్తాయి. కోపదారి మనిషిగా ముద్రపడే అవకాశం ఉంది. ఇక రవి మహర్దశలో విద్యా సంబంధమైన విషయాలు, ఆరోగ్య సంబంధమైన విషయాలు, ఆర్థిక సంబంధమైన విషయాలు, రాజకీయ వారసత్వపు విషయాలు, ప్రభుత్వ ఉద్యోగ సంబంధమైన విషయాలు వైద్య, విద్య, వ్యవసాయం, మందుల వ్యాపారం మొదలైన వాటిలో మంచి రాణింపు ఉంటుంది. నేత్ర సంబంధమైన అనారోగ్యాలు చోటు చేసుకుంటాయి. ఇక ఈ రాశికి అంతగా అనుకూలించనటువంటి గురుమహర్దశలో ప్రతి విషయంలోనూ అర్థ ఫలితాలే సంప్రాప్తిస్తాయి. స్థాయి తక్కువగా ఉన్నా స్థిరంగా ఉంటారు. ఎదుటి వారిని చేజాచి అడిగే పరిస్థితి రాదు. అలాగని ఎదుటి వారికి సహాయం చేసే స్థితి ఉండదు. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ మర్యాదలు సంప్రాప్తిస్తాయి. ప్రమోషన్స్ వంటి వాటిలో తగిన న్యాయం జరుగదు. అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా విశేషమైనటువంటి పేరు ప్రఖ్యాతులను సాధించగలుగుతారు. ప్రైవేటు విద్యాసంస్థలను నెలకొల్పగలుగుతారు. స్థిరాస్తి వ్యవహారాలు, రాజీయత్నాలు, మధ్యవర్తిత్వాలు మొదలైన వాటిలో తగు న్యాయం జరుగదు. 16 సంవత్సరాల ఈ గురుమహర్దశా కాలాన్ని నెట్టుకురావాలంటే సుదర్శనహోమం, మన్యుసూక్త హోమం చేయించాలి. నిత్యం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ లేక వేంకటేశ్వర వజ్రకవచం పఠించాలి. ఇక బలవంతుడైన చంద్రమహర్దశలో క్రీడలు, పాల వ్యాపారం, ఆహార సంబంధమైన వ్యాపారాలు బాగుంటాయి. మనోధైర్యం ఏర్పడుతుంది. మధ్యమధ్యలో ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. సహోదర, సహోదరీ వర్గం ఒకరి అభివృద్ధికి ఒకరు సహకరించుకుంటారు. గృహయోగం, వాహనయోగం, విదేశీయోగం సంప్రాప్తిస్తాయి. మానసిక సంబంధమైన రుగ్మతలు సంప్రాప్తించే అవకాశం ఉంది. ఫర్ఫెక్ట్ ఇంటెలిజెంట్‌గా ముద్రపడే అవకాశం ఉంది. 10 సంవత్సరముల ఈ చంద్రమహర్దశా కాలాన్ని అనుకూలంగా మలచుకోవడానికి నిత్యం హనుమాన్‌చాలీసా పారాయణ, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవికి పూజచేయడం, రుద్రహోమం చేయించడం చెప్పదగిన సూచన. ఇక ఈ రాశ్యాధిపతియైన శుక్రమహర్దశలో ఇబ్బందులు కొనితెచ్చుకుంటారు. వ్యసనాలకు బానిసలు అవుతారు. భార్యతో విభేదాలు సంప్రాప్తిస్తాయి. సంసార జీవితం బాగుండదు. ఆడంబరంగా కనబడటానికి ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తారు. సమాజంలో స్థాయి తక్కువ వ్యక్తులను చేరదీసి పనికిమాలిన కార్యక్రమాలు చేస్తారు. వ్యాపారంలో నష్టం వస్తుంది. భాగస్వాములు ముంచుతారు. కళాసాహిత్య సినీరంగాలలో పేరు ప్రఖ్యాతులు సంప్రాప్తిస్తాయి కానీ ఆర్థికంగా తీవ్రమైన నష్టానికి గురి అవుతారు. అయితే కళా సంబంధంగా నిపుణతకు లోటు ఉండదు. 20 యేళ్ళ ఈ శుక్ర మహర్దశా కాలాన్ని నెట్టుకు రావడానికి ప్రతినిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించడం, గో సేవ చేయడం, కలువ పూలతో శ్రీ మహాలక్ష్మీ హోమం చేయడం చెప్పదగినవి. ఇక ఈ రాశి వారికి రాహుమహర్దశ గొప్పగా యోగవంతంగా ఉంటుంది. విదేశీయానము, ఆకస్మిక అదృష్టము, అత్యుత్తమ విద్య, ఆధ్యాత్మిక చింతన, మనోబలం, మంత్రబలం చేకూరతాయి. ఇక కేతు మహర్దశ సాధారణంగా ఉంటుంది. చెప్పుకోదగిన స్థాయిలో గొప్ప ఫలితాలు సంప్రాప్తించవు. 7 సంవత్సరముల కేతుమహర్దశా దుర్నిమిత్తాలను అధిగమించడానికి సర్వాంగులీయం ధరించడం, నిత్యం గణపతి స్తోత్ర పారాయణ చేయడం, గణపతి హోమం చేయించడం చెప్పదగినవి.

### మిథునరాశి వారికి యోగించే దశలు - యోగించని దశలు

ఈ రాశివారికి శుక్రమహర్దశ, బుధమహర్దశ, చంద్రమహర్దశ యోగిస్తాయి. కుజమహర్దశ, గురుమహర్దశ యోగించవు. శనిమహర్దశలో, రవిమహర్దశలో మధ్యస్థఫలితాలు ఉంటాయి. ఈ రాశి వారికి రాజయోగ కారకుడైన శుక్రమహర్దశలో జీవితాశయం నెరవేరుతుంది. అదృష్టవంతురాలు, గుణవంతురాలు అయిన భార్య లభిస్తుంది. ఇతరుల కష్టంతో ఏమాత్రం శ్రమించకుండా, వీరికి లాభం కలిసి వస్తుంది. సినీరచయితలుగా, డైరెక్టర్లుగా రాణిస్తారు. స్త్రీల ద్వారా, చలనచిత్రాల ద్వారా, కళారూపాల ద్వారా విశేషంగా ధనార్జన చేస్తారు. కళాకారులుగా రాణిస్తారు. అనువంశిక ఆస్తులు వృద్ధి చేస్తారు. స్వయం శక్తితో సమాజంలో ఎదుగుతారు. దానశీలత తక్కువగా ఉంటుంది. శరీర పోషణ, అలంకార ప్రియత్వం అధికంగా ఉంటాయి. స్త్రీ సంతానం పట్ల ఎక్కువగా ప్రేమను కలిగి ఉంటారు. సాంకేతిక విద్యలలో రాణిస్తారు. శ్రమలేని ఉద్యోగాలు చేస్తారు. మంచి వ్యూహరచనాపరులుగా పేరు గడిస్తారు. వ్యాపారంలో భాగస్వాములుగా చేరి మిగిలిన భాగస్వాములను ఇంటికి పంపి సంస్థను స్వాధీనం చేసుకుంటారు. విద్యాసంస్థలను స్థాపిస్తారు. సమాజ సేవ

mulugu.com

చేస్తామంటూ సామాజిక సేవా సంస్థలను నెలకొల్పి విదేశీ ద్రవ్యాలను విశేషంగా కొల్లగొడతారు. బ్యాంక్ ఋణాలు ఎగవేస్తారు. చట్టానికి దొరక్కుండా అనేకమైన వైట్ కాలర్ నేరాలు చేస్తారు. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తుల శ్రేణిలో చేరతారు. ఇక ఈ రాశ్యాధిపతియైన బుధ మహర్దశలో అనేక వ్యాపారాలలో బహుముఖంగా రాణిస్తారు. దొంగడాక్యుమెంట్ల ద్వారా లబ్ధి పొందుతారు. డాక్యుమెంట్ రైటర్లుగా గొప్పగా రాణించి లక్షలు, కోట్లు గడిస్తారు. డూప్లికేట్ పత్రాలను సృష్టించి తద్వారా గొప్ప లబ్ధి పొందుతారు. మేధావులను సైతం అవలీలగా బురిడీ కొట్టిస్తారు. ఇళ్ళు, స్థలాలు, భూములు బ్యాంక్ బ్యాలెన్స్‌లు పెంచుకుంటారు. చట్టపరమైన చేదు అనుభవాలను ఎదుర్కొంటారు. బలవత్తరమైన బంధువర్గం అండదండలు లభిస్తాయి. ఇక శనిమహర్దశలో వ్యాపారంలో ఆటుపోట్లు ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. నూనె, ఇనుము వ్యాపారాలు లాభించవు. ఋణాలు తీర్చలేక ఇబ్బంది పడతారు. చట్టపరమైన చిక్కులలో ఇరుక్కుంటారు. వృత్తిలో నిపుణత వల్ల లబ్ధి పొందగలుగుతారు. సామాన్య ప్రజలలో మంచిపేరు, ప్రఖ్యాతులు ఉంటాయి. ఉన్నతాధికారులు మాత్రం నిష్కారణంగా ద్వేషం పెంచుకుంటారు. కష్టానికి కొంత ప్రతిఫలం దక్కుతుంది. దైవానుగ్రహానికి దూరంగా కాలం గడుస్తుంది. 19 సంవత్సరముల శనిమహర్దశా కాలాన్ని నెట్టుకు రావడానికి నిత్యం కాలభైరవాష్టకం పఠించడం, కాలభైరవ రూపు ధరించడం, కాలభైరవ హోమం చేయించడం చెప్పదగినది. ఈ రాశికి యోగకారకుడైన బుధమహర్దశలో స్థిరాస్తుల ధరలు అనూహ్యంగా పెరుగుతాయి. ధనవంతులు అవుతారు. రెండు, మూడు రకాల వ్యాపారాలలో రాణిస్తారు. భాగస్వాములను మోసం చేసారన్న అపఖ్యాతి వస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది. అంచనాలు నిజమవుతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. చర్మసంబంధమైన జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు ఇబ్బందిపెట్టవచ్చు సాహిత్యరంగంలో పేరు వస్తుంది. ముద్రణ, ప్రచురణ, రచన మొదలైనవి లాభిస్తాయి. బంధువుల అండదండలు లభిస్తాయి. ఈ రాశికి యోగకారకుడైన బలవంతుడైన చంద్రమహర్దశలో విదేశీయానం, క్రీడలు విద్యాసంబంధమైన వ్యాపారాలు కళలకు సంబంధించిన విషయాలు, సినీ వ్యాపారం, పాలు, పండ్లు చిన్నపిల్లలకు సంబంధించిన ఆహార పదార్థాల తాలూకు వ్యాపారాలు లాభిస్తాయి. జలగండం సంభవిస్తుంది. ఆస్తమా, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులు ఏర్పడతాయి. స్త్రీలవల్ల మేలు కలుగుతుంది. మాతృసంబంధమైన వంశపారంపర్య ఆస్తులు కలిసి వస్తాయి. అన్నిరంగాలలోనూ క్రమవృద్ధి ఏర్పడుతుంది. కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. సాహసవంతమైన క్రీడలలో పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. ఈ దశలో మహాలక్ష్మీదేవి పూజ మంచి ఫలితాలను ఇస్తుంది. నేత్ర ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి. ఇక రవి మహర్దశలో విలువైన స్థిరాస్తులను చాలా తక్కువ ఖరీదుకు అమ్ముకోవలసి వస్తుంది. ఇందులకు గాను విచారించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. విద్యలో ప్రతిభా పాటవాలు అఖండంగా ఉన్నప్పటికీ ఫలితాలు సాధారణంగానే ఉంటాయి. సహోదర, సహోదరీ వర్గంతో విభేదాలు ఏర్పడతాయి. స్నేహితులు మోసం చేస్తారు. అధికారుల వలన ఇబ్బందులు, చట్టపరమైన చిక్కులు ఏర్పడతాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. పెద్దగా సహకరించదు. శిరోవేదన పార్శ్వపు నొప్పి ఇబ్బంది పెడతాయి. యూనియన్ వ్యవహారాలలో దెబ్బతింటారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మనోధైర్యం కోల్పోరు. ఆ మనోధైర్యమే చాలా సందర్భాలలో రక్షిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. 6 సంవత్సరముల ఈ రవి మహర్దశా దుర్యోగాల నుండి ఉపశమనం పొందడానికి రుద్రహోమం చేయించాలి. రవిగ్రహ జపం చేయించాలి. నిత్యం సూర్యాష్టకం పఠించాలి. ఈ రాశికి యోగ కారకుడు కానటువంటి కుజ మహర్దశలో అప్పుల బాధ ఆర్థిక బాధ ఇబ్బంది పెడుతుంది. ప్రయాణాలలో ప్రమాదాలు సంభవిస్తాయి. విలువైన స్థిరాస్తులను అమ్మవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరులు చేసిన నమ్మకద్రోహం వల్ల ఇబ్బంది పడతారు. తక్కువ స్థాయి వ్యక్తులతో సహచర్యం చేయవలసి వస్తుంది. కోర్టులు, పోలీస్ స్టేషన్‌లు, మధ్యవర్తిత్వాలు, పంచనామాలు, అజ్ఞాతవాసం సంభవిస్తాయి. ఆయుధాల వల్ల నష్టం కలుగుతుంది. శస్త్ర చికిత్సలు జరుగుతాయి. బంధువులు, స్నేహితులు వెలివేస్తారు. 7 సంవత్సరముల ఈ కుజమహర్దశ కాలాన్ని అధిగమించడానికి అంగారకహోమం చేయించాలి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రతి మంగళవారం పాలాభిషేకం చేయించాలి. ఇక గురు మహర్దశలో చాలా వరకు చేదు అనుభవాలు ఎదురవుతాయి. అయితే సమాజంలో ఒక బలహీనమైన మంచి వ్యక్తిగా గుర్తింపు వస్తుంది. ఆర్థిక స్థితి బాగుండదు. కష్టపడి సంపాదించిన ధనం ఖర్చులకే సరిపోతుంది. విజ్ఞాన, వేదాంతం సంస్కృతంతో సహా ఇతర భాషలలో నైపుణ్యం ఏర్పడుతుంది. భార్యాభర్తల సంబంధాలు అన్యోన్యంగా ఉండవు. ప్రేమాస్పదమైన వ్యక్తులు దూరం అవుతారు. కొంతలోకొంత విద్యా సంస్థలు లాభిస్తాయి. మంచి ఆధ్యాత్మిక ప్రవృత్తి, సాంప్రదాయ నడవడిక ఏర్పడతాయి. 16 సంవత్సరముల ఈ గురుమహర్దశా కాలాన్ని సుఖమయం చేసుకోవడానికి సుదర్శన హోమం చేయించాలి. గురుగ్రహ జపం చేయించి శనగలు దానం ఇవ్వాలి. నిత్యం విష్ణుసహస్రనామ స్తోత్రం పఠించాలి. ఇక ఈ రాశి వారికి కుజగ్రహ బలాన్ని అనుసరించి కేతు గ్రహము తన కేతుమహర్దశలో, శనిగ్రహ బలాన్ని అనుసరించి రాహువు తన రాహు మహర్దశలో ఫలితాలను ఇస్తారు. అయితే రాహుకేతు మహర్దశలో ఫలితాలు మధ్యస్తంగా ఉంటాయి. రాహుకేతు ప్రీతికి శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజ చేయించుట, చండీహోమం చేయించుట చెప్పదగినది.

### కర్కాటకరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈరాశివారికి గురుమహర్దశ, చంద్రమహర్దశ, కుజమహర్దశ, రవిమహర్దశలు యోగవంతమైనవి. శుక్రమహర్దశ, బుధమహర్దశలు యోగించవు. శనిమహర్దశ, రాహుకేతు మహర్దశలు మధ్యస్త ఫలితాలను ఇస్తాయి. ఈ రాశికి యోగకారకుడైన గురుమహర్దశలో సువర్ణలాభం, భూలాభం, ధనలాభం ఏర్పడతాయి. కొన్ని సంస్థలను స్థాపించి అభివృద్ధి చేస్తారు. ఆధ్యాత్మిక సంస్థలను కూడా స్థాపిస్తారు. వాటికి కావలసిన విరాళాలను విస్తృతంగా సేకరించగలుగుతారు. స్థాయి తక్కువ వ్యక్తులను బురిడీకొట్టిస్తారు. వాళ్ళ ద్వారా విశేషమైనటువంటి లాభాలు పొందుతారు.

ప్రజలకు చెప్పేది ఒకటి చేసేది ఒకటి. మనసంతా ధనం మీదే కేంద్రీకృతమై ఉంటుంది. తక్కువ స్థాయిలో ప్రారంభమైన జీవితం అత్యంత ఉన్నత దశకు చేరుకుంటుంది. ప్రభుత్వ రంగ సంస్థలను చట్టవిరుద్ధంగా మోసం చేసి లబ్ధి పొందుతారు. రాజకీయ జీవితం ఏర్పడవచ్చు. శత్రువర్గాన్ని నిర్మూలించడానికి అనేక యుక్తులు పన్నుతారు. తానున్న రంగంలో ఎవరినీ ఎదగనివ్వకుండా ఉక్కుపాదంతో అణచివేస్తారు. స్వగృహయోగం, విద్యాసంస్థల అభివృద్ధి అత్యున్నతంగా ఉంటుంది. ఇక ఈ రాశ్యాధిపతియైన చంద్రమహర్దశలో వ్యాపార విద్యారంగాలలో అభివృద్ధి సాధిస్తారు. అనువంశిక వ్యాపారాలను అభివృద్ధి చేస్తారు. స్త్రీల భాగస్వామ్యంతో సహకారంతో అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ అభివృద్ధి బాగుంటుంది. కలుసుబాటుకు భార్య జాతకం తోడు అవుతుంది. అయితే ప్రతి విషయంలో మానసిక వత్తిడి, ఏకాంత భావన ఇబ్బంది పెడతాయి. జలసంబంధమైన వ్యాపార విషయాలు అనుకూలిస్తాయి. విదేశీయానం చేస్తారు. ఈతలు, క్రికెట్, టెన్నీస్, చదరంగం వంటి క్రీడలలో రాణిస్తారు. సంగీతంలో ప్రావీణ్యత గుర్తింపు సంపాదించగలుగుతారు. తెలివైనవారిగా పేరు గడిస్తారు. ఇతరులతో అనవసరంగా పోటీ పెట్టుకొని మానసికంగా ఇబ్బంది పడతారు. అసూయాగ్రస్తమైన మనిషిగా అపఖ్యాతి రావచ్చు. ఇక కుజమహర్దశలో అధికారం కలిగిన ఉద్యోగం, రాజకీయ రంగంలో రాణింపు, గనుల వ్యాపారంలో విశేష ధనార్జన, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో గొప్పగా రాణింపు భూకబ్జాల వల్ల, దౌర్జన్యం వల్ల ధనాన్ని పలుకుబడిని సంపాదిస్తారు.గూఢచర్యంలో నిపుణత ఉంటుంది. స్త్రీలతో విభేదాలు ఏర్పడతాయి. కొంతమంది స్త్రీలతో అక్రమ సంబంధాలు ఏర్పడతాయి. ఎదురుగా అందరూ పొగుడుతారు. పక్కకు తిరుగగానే అందరూ ద్వేషిస్తారు. ఋణాలు తీసుకొని ఎగవేస్తారు. వ్యవసాయ లాభం, యంత్రవాహన సంబంధమైన విషయాలలో లబ్ధి చేకూరుతుంది. ఫైనాన్స్ వ్యాపారంలో ముందుగా రాణించి తరువాత నష్టపోతారు. సంఘ వ్యతిరేక శక్తులను చేరదీస్తారు. వారికి నాయకత్వం వహిస్తారు. వ్యాపారంలోనూ...కార్యాలయంలోనూ తమకు అనుకూలంగా గ్రూపులు కడతారు. ఇతరులను బలహీనులను చేయడం ద్వారా తాను బలపడాలని ప్రయత్నించి విజయం సాధిస్తారు. అత్యాశకు పోనంత వరకు ఈ కుజమహర్దశలో ఇబ్బందులు ఏర్పడవు. ఇక ఈ రాశికి యోగకారకుడైన రవి మహర్దశలో వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నత స్థాయి రాజకీయ అధికార ప్రాప్తి వైద్యునిగా రాణింపు, మందుల వ్యాపారంలో రాణింపు, నిజాయితీ కలిగిన వ్యక్తిగా సమాజంలో ప్రఖ్యాతి, సాహస కృత్యాలు, ఆయుధాలు పేల్చడంలో నిపుణత, నమ్మిన సిద్ధాంతాల కొరకు ప్రయోజనాలను త్యాగం చేయుట, పుత్ర సంతాన ప్రాప్తి, నేత్రరోగము, తండ్రి వలన ఆశించిన ప్రయోజనం లభించకపోవుట, (కొన్నికొన్ని సందర్భాలలో) ఘనచరిత్ర కలిగినటువంటి కుటుంబంలో పుట్టుట, దానధర్మాలు చేసే ధర్మగుణము కలిగి ఉండుట, దురహంకార వైఖరితో నష్టపోవుట జరుగుతాయి. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి శుక్రమహర్దశలో విద్య, ఆరోగ్య, గృహ సంబంధమైన విషయాలు, ఆర్థిక కళత్ర వైవాహిక స్థిరచరాస్తులకు సంబంధించిన విషయాలు ప్రతికూలంగా ఉంటాయి. ప్రతిభ కలిగిన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు మాత్రం సంప్రాప్తిస్తాయి. మంచిమంచి అవకాశాలు చేతి దాకా వచ్చి మరలిపోతాయి. వృత్తి, ఉద్యోగాలలో సాధారణమైన అభివృద్ధి మాత్రమే ఉంటుంది. కష్టపడి కాలంగడుపుతారు. బరువుబాధ్యతలు తీర్చుకోవడానికి అవసరమైన ఆర్థిక పరిస్థితి ఉండదు. శ్రమకు తగ్గ ఫలితాలు కూడా లభించవు. జీవితం చాలా సాదాసీదాగా నడుస్తుంది. 20 సంవత్సరాల శుక్రమహర్దశాకాలాన్ని అధిగమించడానికి మేడి సమిధలతో శుక్రహోమం చేయడం చెప్పదగిన సూచన. గోపూజ వలన కూడా మేలు జరుగుతుంది. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి బుధమహర్దశలో వ్యాపార వ్యవహార సంబంధమైన విషయాలు, కోర్టు తీర్పులు వ్యతిరేకంగా ఉంటాయి. ఎంత శ్రమించినా సాధారణమైన ఫలితాలే తప్ప చెప్పుకోదగిన ఫలితాలు రావు. బంధువర్గంతోను, సహోదర వర్గంతోనూ, సహోదరీ వర్గంతోనూ విభేదాలు ఏర్పడతాయి. మీ తెలివి తేటలు, చతురత, మేధస్సు ఇతరులు ఉపయోగించుకొని తగిన ప్రతిఫలం ముట్టచెప్పరు. గణిత విద్యపై మంచి పట్టు సాధించగలుగుతారు. రచనలలో కొంతవరకు పేరు ప్రఖ్యాతులు వస్తాయి. జీవితభాగస్వామితో విభేదాలు, సివిల్, క్రిమినల్ కేసులు మొదలయినవి బాధిస్తాయి. డాక్యుమెంట్ల రూపంలో మోసాలు జరుగుతాయి. మీకు అనుకూలంగా వ్రాయబడిన డాక్యుమెంట్లలో మార్పులు, చేర్పులు జరిగి మీ ప్రయోజనాలకు గండిపడుతుంది. ఇంటిలో అయినవారి పెత్తనం కన్నా.... కానివారి పెత్తనమే అధికమవుతుంది. జీర్ణకోశ సంబంధమైన ఇబ్బందులు రావచ్చు. జ్ఞాపకశక్తి తగ్గుతుంది. 17 సంవత్సరముల ఈ బుధమహర్దశను దాటవేయడానికి సుదర్శన హోమం చేయించడం నిత్యం విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణ, వేంకటేశ్వర వజ్రకవచ స్తోత్ర పారాయణ చేయడం చెప్పదగినది. ఈ రాశికి మధ్యస్త ఫలితాలను ఇచ్చేటటువంటి శనిమహర్దశలో కష్టం మీద వివాహం జరుగుతుంది. భార్య సమర్ధవంతురాలై ఉంటుంది. స్వయం సంపాదన లేక కొద్దిపాటి ఆస్తి కలిగి ఉంటుంది. ప్రజా సంబంధాలు బాగుంటాయి. శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమించి మంచి ఫలితాలను రాబడతారు. మంచి ఫలితాలలో మీకు రావలసిన వాటా సక్రమంగా అందదు. స్నేహిత వర్గం ఒకరి తరువాత ఒకరు మోసమే చేస్తారు. చూసే వాళ్ళకు మీ స్థితి గొప్పగా ఉన్నా వాస్తవ జీవితం అలా ఉండదు. సంతాన ప్రాప్తి సంతానం వల్ల ఇబ్బందులు సంభవం. నైతిక బాధ్యతలను పూర్తి చేయడానికి తల్లిదండ్రులను సంతోష పెట్టడానికి మీరు చేసే పనులు కృషి చెప్పుకోదగిన ఫలితాలను ఇవ్వవు. ఏది ఏమైనప్పటికీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి స్థానం ఎక్కడా లభించదు. రాహు దశ సాధారణంగా ఉంటుంది. కేతు దశ మంచి ఫలితాలను ఇస్తుంది.

## సింహరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈరాశివారికి రవి మహర్దశ, గురుమహర్దశ, కుజమహర్దశ యోగవంతమైన ఫలితాలను ఇస్తాయి. శుక్రమహర్దశ, చంద్రమహర్దశ, బుధ మహర్దశ యోగించవు. రాహుమహర్దశ, కేతు మహర్దశ, శనిమహర్దశ మధ్యస్త ఫలితాలను ఇస్తాయి. ఈ రాశికి యోగకారకుడు, రాశ్యాధిపతియైన రవిమహర్దశలో శక్తి సామర్థ్యాలకు తగిన స్థానం గుర్తింపు లభిస్తుంది. తండ్రికి మంచి యోగం

కలుగుతుంది. తండ్రి సమాజంలో మంచి ప్రఖ్యాతి కలిగినవాడై ఉంటాడు. అనువంశిక చరిత్ర చాలా గొప్పగా ఉంటుంది. వంశపారంపర్య ఆస్తులు కొంత నష్టమైనా చేతికి అందుతాయి. మహోన్నతమైన ఆశయాలను సాధించడానికి కృషిచేసి విజయం సాధిస్తారు. వైద్యునిగా, నేత్ర వైద్యునిగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. వివిధ భాషలలో ప్రవేశం కలిగి ఉంటారు. ప్రపంచంలో వివిధ ప్రదేశాలను సందర్శిస్తారు. మనస్సుకు నచ్చిన స్త్రీని వివాహం చేసుకోగలుగుతారు. అహంభావం శృతిమించనంతవరకు యోగానికి ఇబ్బంది లేదు. దానధర్మాలు చేస్తారు. కానీ అందులో అపాత్రదానాలే ఎక్కువగా చోటు చేసుకుంటాయి. ఏది ఏమైనప్పటికీ తాము చేస్తున్న వృత్తిలోనూ, ఉద్యోగంలోనూ అత్యంత నైపుణ్యం కలిగి ఉంటారు. అనేక మందికి జీవన భృతులు కల్పిస్తారు. సామాజిక విషయాలకు ఎక్కువగా స్పందించి సహాయం చేస్తారు. బాధపడతారు. ఇక గురుమహర్దశలో సాధారణమైనటువంటి జీవితం ఉన్నత స్థాయికి చేరుతుంది. ఇటుక రాళ్ళతో మీరు నిర్మించుకున్న చిన్న ఇళ్ళు భవంతి అవుతుంది. శక్తి సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయి. సమాజం ప్రభుత్వం గుర్తిస్తుంది. ఆర్థికంగా బలపడతారు. మేధావిగా పేరు ప్రఖ్యాతులు సంప్రాప్తిస్తాయి. స్థిరచరాస్తులు ఏర్పరచుకోగలుగుతారు. సమాజంలో మీ మాటకు గొప్ప విలువ ఉంటుంది. రాజకీయ పదవులు వరిస్తాయి. మధ్యమధ్యలో ఆరోగ్యపరమైన ఇబ్బందులు సంప్రాప్తిస్తాయి. సంతానం యొక్క అభివృద్ధి వారి యొక్క నడవడిక మానసిక వేదనకు కారణం అవుతుంది. వాళ్ళను సరియైన దారిలో పెట్టడానికి చేసే ప్రయత్నాలు పెద్దగా ఫలించవు. బంధుమిత్రులను, స్నేహితులను ఒక స్థాయికి తీసుకురావడానికి తాపత్రయపడతారు. అందుకు మీరు చేసే ప్రయత్నాలు వ్యర్థమవుతాయి. జీవిత భాగస్వామి వైపు బంధువులతో వైరం ఏర్పడుతుంది. భార్యకోసం ఏమి చేసినా ఎంతచేసినా సంతృప్తి కలుగదు. మీరు కుటుంబాన్ని విస్మరించారన్న ఒక నింద ప్రచారంలో ఉంటుంది. జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకుంటారు. ఇక ఈ రాశికి యోగకారకుడైన కుజమహర్దశలో సమాజంలో పేరు ప్రఖ్యాతులు, ధనము, భూ సంపద ఉపయుక్తమైన విద్య సంప్రాప్తిస్తాయి. గారాబంగా పెరిగి అనేక సౌఖ్యాలను అనుభవిస్తారు. బాధ్యతలు లేనట్టుగా ప్రవర్తిస్తారు. యవ్వనంలో పాటించవలసిన క్రమశిక్షణను పాటించరు. వ్యసనపరులు అవుతారు. జీవితాన్ని అనుభవిస్తారు. మంచి ఉద్యోగంలో స్థిరపడతారు. రాజకీయరంగంలో రాణించి మంత్రి పదవి చేపడతారు. తరతరాలకు తరగనటువంటి ఆస్తిని సంపాదిస్తారు. మంచి వ్యక్తిగా పేరు లేకపోయినా సమర్థవంతమైన వ్యక్తిగా పేరు గడిస్తారు. ఇక ఈరాశికి యోగకారకుడు కానటువంటి శుక్రమహర్దశలో స్త్రీలతో, భార్యతో విభేదాలు, బంధువులలో అపఖ్యాతి, పిల్లలకు దూరంగా ఉండవలసిన పరిస్థితి, ఎదుగుబొదుగు లేని ఉద్యోగం, ఆకస్మిక ఆస్తి నష్టం, ధన నష్టం, నమ్మక ద్రోహం వలన నష్టపోవుట, కళా సాహిత్య రంగాలలో రాణించడానికి చేసే ప్రయత్నాలు విఫలమవుట, అసాధారణమైనటువంటి ప్రతిభా పాటవాలు వెలుగులోనికి రాకపోవుట, క్రిమినల్ కేసులు, ఎంతకు తెగనటువంటి సివిల్ కేసులు, సహోదరీ వర్గం కక్ష కట్టుట, నిష్కారణమైనటువంటి నిందారోపణలు సంభవం. ఉద్దేశ్యపూర్వకంగా ఓ స్త్రీని మీ జీవితంలోనికి ఆహ్వానించి ఇబ్బందులు తెచ్చుకుంటారు. దుర్వ్యసనాల వల్ల చెడ్డపేరు వస్తుంది. 20 ఏళ్ళ ఈ శుక్రమహర్దశాకాలాన్ని అధిగమించడానికి మేడిసమిధలతో భృగుపాశుపత హోమం చేయించాలి. నిత్యం మహాలక్ష్మీదేవి పూజ చేయడం, గోపూజ చేయడం చెప్పదగినవి. ఇక ఈరాశికి యోగకారకుడు కానటువంటి చంద్రమహర్దశలో మానసిక దౌర్బల్యము, కుటుంబ సమస్యలు, వ్యాపార నష్టం, అనారోగ్యము, ఆర్థిక స్థితి అతలాకుతల మగుట, శక్తికి మించిన ఖర్చులు, ఇబ్బందులు ఏర్పడతాయి. ఆదాయానికి, ఖర్చులకు సంబంధము ఉండనే ఉండదు. ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకొనడానికి స్థిరాస్తులను అమ్మవలసి వస్తుంది. తల్లివైపు బంధువులతో విరోధాలు ఏర్పడతాయి. తల్లిదండ్రుల నిర్ణయాలను కూడా ప్రశ్నించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. జూదం దుర్వ్యసనాలు కొంతకాలం ఇబ్బంది పెడతాయి. ప్రారంభించిన సంస్థలను, వ్యాపారాలకు పెట్టుబడి తగినంత లేక మధ్యలోనే అర్ధాంతరంగా మూసివేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. మేధస్సు ప్రతిభాపాటవాలు కలిగి ఉండి, ఆశించిన బ్యాంకు ఋణాలు మంజూరు కాక ఆర్థిక స్థోమత చాలినంతలేక వ్యాపారాలను ప్రారంభించలేరు. పెట్టుబడిలేక ఫ్యాక్టరీలు మధ్యలోనే మూతపడతాయి. 10 సంవత్సరముల ఈ చంద్రమహర్దశను దాటడానికి నిత్యం మహాలక్ష్మీదేవి పూజ, కలువపూలతో మహాలక్ష్మీ హోమం చేయించడం చెప్పదగిన సూచన. ఈ దశలో ఈతలకు జలవిహారాలకు దూరంగా ఉండటం మరియొక సూచన. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి బుధ మహర్దశలో ఆర్థిక నష్టము, బంధువులు ఆస్తులను కాజేయుట, ఆరోగ్యపరమైన ఇబ్బందులు, సామర్థ్యానికి తగిన గుర్తింపు లభించకపోవుట, జీవించడానికి సరిపోవు ధనం సంపాదించడానికే అష్టకష్టాలు పడుట, స్త్రీలతో విరోధము, వ్యవహారాలలో అపజయం, మధ్యవర్తిగా ఉండి తీవ్ర ఇబ్బందులు పడుట, లిఖిత పూర్వకంగా కొన్ని తప్పులు చేయుట అధికారులు వ్యతిరేకమైన తాకీదులను ఇచ్చుట సంప్రాప్తిస్తాయి. జ్యేష్ఠ సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వాక్చాతుర్యంతో రోజులను వెళ్ళదీయగలుగుతారు. జ్యోతిష శాస్త్రం ద్వారా జీవనం వెళ్ళదీయుట, చిన్నచిన్న చేతివృత్తి పనులను చేసుకొనుట మొదలయినవి సంభవం. మీ చాతుర్యం వల్ల ఇతరులు లాభపడినా వాళ్ళు తిరిగి సహాయం చేయరు. 17 సంవత్సరముల ఈ బుధమహర్దశాకాలాన్ని దాటుకోవడానికి నిత్యం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, వేంకటేశ్వర వజ్రకవచం పఠించడం చెప్పదగినవి. సుదర్శన హోమం చేయించటం కూడా చెప్పదగినది. ఇక ఈ రాశికి మధ్యస్త ఫలితాలను యిచ్చే శని మహర్దశలో వివాహం జరుగుతుంది. దాంపత్య జీవనం మధ్యస్తంగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా పురోగతి లభిస్తుంది. ఆరోగ్యపరమైన ఇబ్బందులు. కోర్టు వ్యవహారాలలో అనుకూల ఫలితాలు సంభవిస్తాయి. చదివిన విద్య జీవనానికి ఉపకరిస్తుంది. ప్రజా సంబంధాలు ఎక్కువగా ఉంటాయి. సంతానపరమైన సమస్యలు ఏర్పడతాయి. సంతానం గురించి మానసిక వేదన చెందవలసి ఉంటుంది. వంశానుసారంగా సంప్రాప్తించ వలసిన ఆస్తి పాస్తులకు విఘాతం కలుగుతుంది. ప్రజలలో అపోహలు, అపనిందలు అపఖ్యాతి చోటు చేసుకుంటాయి. భాగస్వామ్య వ్యాపారంలో

mulugu.com

నష్టం వస్తుంది. 19 సంవత్సరముల ఈ శని మహర్దశా కాలాన్ని దాటవేయడానికి నిత్యం హనుమాన్ చాలీసా పఠించడం, శనికి శనిత్రయోదశి నాడు తైలాభిషేకం చేయించడం, కాశీక్షేత్ర సందర్శన, రుద్రహోమం చేయించడం చెప్పదగినవి. రాహు-కేతువుల దశలు మధ్యస్థ ఫలితాలను ఇస్తాయి.

## కన్యరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈ రాశివారికి శుక్రమహర్దశ, బుధ మహర్దశ, శనిమహర్దశ యోగిస్తాయి. గురు మహర్దశ, రవి మహర్దశ, చంద్రమహర్దశ యోగించవు. కుజ మధ్యస్థ ఫలితాలను ఇస్తుంది. ఈ రాశికి రాజయోగ కారకుడైన శుక్రమహర్దశలో అఖండ వైభవం, సమాజంలో పేరు ప్రఖ్యాతులు, వైవాహిక యోగం, స్థిరచరాస్తుల సంపాదన శ్రమించకుండా రాత్రికి రాత్రే అదృష్టం కలిసి వచ్చుట, సాహిత్యరంగాలలో అఖండ ఖ్యాతి ధన ప్రాప్తి సమాజంలో ఉన్నత స్థాయి వారితో సన్నిహిత సంబంధాలు, గొప్ప వ్యక్తిగా గుర్తింపు ప్రజలలో ఆకర్షణ జీవితాన్ని సంతోషంగా గడపగలుగుతారు. భోగభాగ్యాలతో తులతూగుతారు. అఖండ విద్యాయోగ్యత ఏర్పడుతుంది. చలనచిత్ర రంగంలో రాణింపు అనేక శుభఫలితాలు సంప్రాప్తిస్తాయి. ఇక బుధమహర్దశలో సామర్థ్యం గల వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది. రచనా వ్యాసంగాలలో ప్రఖ్యాతి, ధనం లభిస్తుంది. ఆర్థికవేత్తగా గణితవేత్తగా ప్రఖ్యాతి లభిస్తుంది. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ వంటి అత్యున్నత కోర్సులకు ఎంపిక అవుట, మంచి మేధస్సు, జ్ఞాపకశక్తి, దురలవాట్లు లేని క్రమశిక్షణాయుతమైన జీవితం, భోజన ప్రియత్వం, ప్రియభాషిత్వం, వాక్చాతుర్యం, దాయాదులతో విరోధం, జీవితంలో అభివృద్ధి, స్థిరత్వం సాధించగలుగుతారు. ఇక ఈరాశికి యోగకారకుడైన శనిమహర్దశలో ప్రజాకర్షణ రాజకీయ పలుకుబడి ఏర్పడుతుంది. ఎంతో శ్రమించి వృత్తి, ఉద్యోగాలలో మంచి స్థాయికి చేరుకుంటారు. భారీనష్టాలను చవిచూస్తారు. వెంటనే తేరుకొని భారీ లాభాలను కూడా సాధించగలుగుతారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు కలిసి వస్తాయి. ఆటో మొబైల్ రంగంలో బాగా కలిసి వస్తుంది. సాంకేతికపరమైన విద్యలలో రాణించి అత్యున్నత స్థానాలను అధిరోహిస్తారు. తాను చేసే ఏ సంస్థనైనా లాభాల బాటలో నడిపిస్తారు. అవార్డులు అందుకుంటారు. ఏపనినైనా నిజాయితీతో చేస్తారు. శ్రమకు తగిన ఫలితం లభించకపోతే నిరాశ పడతారు. కక్షసాధింపు ధోరణి ఉంటుంది. ఇతరుల కోసం అభిప్రాయాలను మార్చుకోరు. ఎంతటి ఉన్నత స్థానాలలో ఉన్నవారైనా సరే మీరు నిర్ణయం తీసుకున్నాక రాజీపడరు. పెద్దవాళ్ళు జోక్యం చేసుకొని మీ నిర్ణయాలు మార్చే యత్నం చేసినా మొండిగానే వ్యవహరిస్తారు. విశేషమైన జ్ఞాపకశక్తి ఉంటుంది. ఎక్కువగా ప్రశాంతంగానే కనపడతారు. మానసిక వత్తిడికి దూరంగా ఉంటారు. విషయాలకు వెనువెంటనే స్పందించరు. సమయం తీసుకొని అభిప్రాయాలు వెల్లడిస్తారు. ఇక ఈ రాశికి మధ్యస్థ ఫలితాలను ఇచ్చే కుజుడు తన కుజమహర్దశా కాలంలో భూమి సంబంధమైన లాభాలను ఇస్తాడు. యంత్రాల వల్ల, భూముల వల్ల జీవిత గమనమే మారిపోతుంది. సాహసాలు చేస్తారు. అందరూ వద్దన్న పని చేసి అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. లాభించవు అనుకున్న అంశాలు లాభిస్తాయి. పెద్దగా ఆశలు పెట్టుకున్న రంగాలు ఫలించవు. క్రీడారంగంలో, రాజకీయరంగంలో విశేషంగా రాణిస్తారు. సైంటిస్టుగా, డాక్టరుగా, లాయరుగా అఖండ ఖ్యాతి లభిస్తుంది. దాయాదుల తోటి, సహోదర వర్గంతోటి విభేదాలు, క్రిమినల్ కేసులు పంచాయితీలు కొట్లాటలు, సంఘ వ్యతిరేక శక్తిగా ముద్రపడుట, పెను వివాదాలకు మూలకారణమవుట, స్వల్ప కారాగార వాసము, కోర్టు తీర్పులు అనుకూలంగా రావడం మొదలైనవి సంభవిస్తాయి. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి గురు మహర్దశలో వైవాహిక సంబంధమైన చిక్కులు, వివాదాలు ఏర్పడతాయి. ఎంతో శక్తి సామర్థ్యాలు ఉండి తక్కువ స్థాయి వాళ్ళ దగ్గర జీతానికి పనిచేయవలసి వస్తుంది. కష్టం ఒకల్లది అనుభవం ఒకల్లది అవుతుంది. ఆధ్యాత్మిక విషయ వేదాంత వ్యాకరణాల పట్ల తెలుగు సంస్కృత ఆంధ్రభాషల యందు ప్రావీణ్యత ఉంటుంది. మంచి అవకాశాలు వచ్చినా అనవసరమైన డాంభికాలకు పోయి అవకాశాలను వదులుకుంటారు. కొన్ని సందర్భాలలో వీళ్ళు చేస్తున్న పనులకు వీళ్ళను చూసి కోపం కలుగుతుంది. వాళ్ళ స్థితిని చూస్తే జాలి వేస్తుంది. ఆర్థిక స్థితి ఎంత కష్టించినా లోటుగానే ఉంటుంది. సమాజంలో ఉన్నత స్థాయి వర్గాల వారు పూజ్యులు గురుస్థానాలలో ఉన్నవారు వీరిపట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తారు (నిష్కారణంగా). 16 సంవత్సరముల ఈ గురుమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి నిత్యం శ్రీ వేంకటేశ్వర వజ్రకవచం పఠించండి, సుదర్శన హోమం చేయించడం, సిద్ధగంధంతో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పూజించడం చెప్పదగినవి. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి రవిమహర్దశలో ధన నష్టము, వ్యాపారము సరిగ్గా సాగకపోవుట, అధికారుల వల్ల నష్టపోవుట, సివిల్ క్రిమినల్ కేసులు, భార్యాభర్తల మధ్య విభేదాలు తండ్రి వల్ల నష్టం జరుగుట ప్రభుత్వ ఉద్యోగం చేజారిపోవుట, చేతిలో అధికారం ఉండి ఏపని చేయలేని అశక్తత, సంతానం యొక్క నడవడిక ఆందోళన కలిగించుట, పార్శ్వపు నొప్పి, శిరోవేదన, అవమానం మొదలైనవి సంప్రాప్తిస్తాయి. 6 సంవత్సరముల ఈ రవిమహర్దశాకాల దుర్యోగాల ఉపశమనమునకు ఏకాదశరుద్రులలో ఒకడు రవి కనుక రుద్రహోమం చేయించడం, నిత్యం సూర్యాష్టకం పఠించడం చెప్పదగినది. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి చంద్రమహర్దశలో తీసుకునే ప్రతి నిర్ణయం చాలా జాగ్రత్తగా ఆలోచించి తీసుకోవాలి. సెల్ఫ్‌డ్రైవింగ్, ఈతలు, సాహస క్రీడలకు దూరంగా ఉండాలి. కళా సినీ రంగాలలో పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. కానీ ఆర్థికంగా పేరు పొందేది ఏదీ ఉండదు. జ్యేష్ఠసంతాన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలవల్ల ఆత్మీయుల వల్ల అప్రతిష్ఠ ఏర్పడుతుంది. తల్లితో భేదాభిప్రాయాలు ఏర్పడతాయి లేక తల్లి ఆరోగ్యం క్షీణిస్తుంది. తల్లివైపు బంధువులతో విభేదాలు ఏర్పడతాయి. మనస్సుకు నచ్చి మాట ఇచ్చిన స్త్రీ మాటమీద నిలువదు. ఇది ఎంతో నైరాశ్యానికి, మానసిక వేదనకు కారణమవుతుంది. వెండి వస్తువులు ధరించాలన్న కోరిక ప్రబలంగా ఉంటుంది. ఊపిరి తిత్తులకు సంబంధించిన ఇబ్బందులు, ఉబ్బసం వంటి అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. మానసిక వత్తిడి (సైకలాజికల్ డిప్రెషన్) ఏర్పడుతుంది. 10 సంవత్సరముల ఈ చంద్రమహర్దశాకాల దుర్యోగాల ఉపశమనంనకు నిత్యం ఆరావళి

కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించడం, గో సేవ, వెండి ఆవుదూడ ప్రతిమను దానం చేయడం, కలువ పూలతో మహాలక్ష్మీహోమం చేయించడం చెప్పదగినవి. కన్యరాశి వారికి రాహుమహర్దశలో మంచి ఫలితాలు ఉంటాయి. కేతు మహర్దశలో మధ్యస్థ ఫలితాలు ఉంటాయి.

## తులారాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

ఈ రాశివారికి శని మహర్దశ, బుధ మహర్దశ, కుజ మహర్దశ శుక్ర మహర్దశ యోగిస్తాయి. రవి మహర్దశ, గురుమహర్దశలు యోగించవు. చంద్రమహర్దశ, రాహుమహర్దశ, కేతు మహర్దశ యోగిస్తాయి. ఈ రాశికి రాజయోగకారకుడైన శనిమహర్దశలో స్థిరాస్తులు వంశపారంపర్య ఆస్తులు దక్కుతాయి. వివాదాస్పదమైన, విలువైన ఆస్తులు సంక్రమిస్తాయి. చిన్నవ్యాపారం, గొప్పగా విస్తరిస్తుంది. ప్రజాకర్షణ, రాజకీయ పదవి సంప్రాప్తిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలలో పోటీ పరీక్షలలో విజయాలను సాధిస్తారు. అధికారపదవులు దక్కించుకుంటారు. ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు ఏర్పడినా వాటిని అవలీలగా అధిగమించగలుగుతారు. శారీరక, మానసిక బలం అధికంగా ఉంటుంది. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో రాణిస్తారు. బంధువులకు సహాయకారిగా ఉంటారు. సహోదర, సహోదరీ వర్గాన్ని ఆదుకుంటారు. కుటుంబ భారమంతా నెత్తిన వేసుకుని కుటుంబ అభివృద్ధికి తోడ్పడతారు. మంచి పాలనాదక్షత కలిగి ఉంటారు. వడ్డీ వ్యాపారం కలిసి రాదు. దానధర్మాలు చేయడంలో కొంచెం వెనుకంజలో ఉంటారు. తల్లిదండ్రుల ఆశీస్సులు లభిస్తాయి. కొన్ని కొత్తకొత్త విషయాలు కనిపెట్టి గొప్ప పేరు తెచ్చుకుంటారు. అదేవిధంగా సామాజికపరమైన అంశాలపై పుస్తకాలు వ్రాసి విశేషమైన ఖ్యాతి గడిస్తారు. ఇష్టదేవతా ప్రతిష్ఠ చేస్తారు. ఈ 19 సంవత్సరముల శనిమహర్దశా కాలంలో మరిన్ని అనుకూలమైన ఫలితాలు సాధించడానికి కుక్కలకు గోధుమ రొట్టెలు ఆహారంగా సమర్పించడం చెప్పదగినది. ఇక బుధమహర్దశా కాలంలో విద్వాంసుడిగా పేరు ప్రఖ్యాతులు సంప్రాప్తిస్తాయి. రాజకీయ చతురత కలిగిన నాయకుడిగా ప్రఖ్యాతి లభిస్తుంది. ఆహార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. సివిల్ కేసుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. ఒకానొక స్థిరాస్తి కొరకు దీర్ఘకాలం కోర్టులో పోరాడవలసి వస్తుంది. బంధువుల సహాయ నిరాకరణ, ఐన వాళ్ళు నిష్కారణంగా ద్వేషం పెంచుకొనుట జరుగుతుంది. అయినప్పటికీ వ్యక్తిగత శక్తి సామర్థ్యాలతో ఉన్నత స్థితినే సాధించగలుగుతారు. బాధ్యతలు మరువకుండా మసలుకుంటారు. కష్టపడి సంపాదించిన ధనం కొద్దిగా వ్యర్థమవుతుంది. స్థిరాస్తులు, విలువైనటువంటి భూములు సముపార్జించు కోగలుగుతారు. ప్రసంగాల వల్ల మహత్తరమైన ప్రఖ్యాతి అందరిని కలుపుకొని వెళ్ళే మనస్తత్వం ఉన్నా ఏదో ఒక అపనింద ముద్ర పడుతుంది. కుటుంబ సంబంధమైన వ్యవహారాలను సమర్థవంతంగా లాక్కు రాగలుగుతారు. చిన్నచిన్న విభేదాలను ఆదిలోనే తుంచివేస్తారు. రచనా వ్యాసంగాలలో ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే కొన్ని రచనలు వివాదాస్పదమవుతాయి. చర్మసంబంధమైన, జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు సంప్రాప్తించవచ్చు. దశాకాలం మొత్తం మీద మానసిక ఆనందం కలుగుతుంది. స్థాయి పెరుగుతుంది. ఇక కుజమహర్దశలో ఋణశేషం, శత్రుశేషం లేకుండా చేస్తారు. వివాదాస్పద అంశాలను అనుకూలంగా మలచుకోగలుగుతారు. ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టడానికి వివాదాలను మీరే సృష్టిస్తారు. వివాహకాలం భార్యాభర్తల మధ్య విభేదాలు చోటు చేసుకుంటాయి. అయితే మూడోకంటికి తెలియనివ్వకుండా జీవిత భాగస్వామితో సర్దుకుపోతారు. జీవితభాగస్వామితో విభేదాలు రచ్చకెక్కనంత వరకు ఇబ్బందులు ఏర్పడవు. భూమి సంబంధమైన విషయాలు, అధికార ప్రాప్తికి సంబంధించిన విషయాలు కలిసి వస్తాయి. ఆత్మీయ వర్గంతో విభేదాలు వస్తాయి. జీవితంలో అత్యుత్తమ శిఖరాలు అధిరోహించడానికి భార్యవల్ల ఆటంకం కలుగుతుంది. ఇక చంద్రమహర్దశలో నష్టపోయిన ద్రవ్యాన్ని తిరిగి పొందడం జరుగుతుంది. తల్లితో అనుబంధం జీవితంలో చెప్పుకోదగినంత ప్రభావం చూపుతుంది. నాట్యము, సంగీతము చలనచిత్ర రంగంలోనూ రాణిస్తారు. మీ స్వేచ్ఛకు దగ్గరివారు అడ్డుతగలడం జరుగుతుంది. ఇందువల్ల అయినవాళ్ళకు సహాయం చేయలేరు. ఎవరికీ తెలియకుండా రహస్యమైన దానధర్మాలు చేస్తారు. బంధువర్గాన్ని ఆదుకుంటారు. ఇక రాహుమహర్దశ అత్యంత యోగవంతంగా ఉంటుంది. అయితే ఆత్మీయులైనవారి పరలోక నిష్క్రమణ మనోవేదనకు కారణం అవుతుంది. కేతు మహర్దశ కూడా యోగవంతంగా ఉంటుంది. ఈ దశలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అనేకం చేస్తారు. ఆధ్యాత్మిక రంగంలోని ప్రముఖులతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. పురాణేతిహాసాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం కలిగి ఉంటారు. మతం మార్చుకునే అవకాశాలు ఉంటాయి. దొంగస్వామీజీలను నమ్మి దివాలా తీస్తారు. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి రవిమహర్దశలో అనారోగ్యము, అధికార వియోగం, వ్యాపారంలో నష్టాలు, భాగస్వాములు మోసం చేయుట, అనువంశిక ఆస్తులు సంక్రమించకుండా డాక్యుమెంట్సులో మోసం జరుగుట, అపఖ్యాతి, క్రిమినల్ కేసులు, జీవితభాగస్వామితో విడిపోవుట మొదలైన దురదృష్టకర సంఘటనలు సంప్రాప్తిస్తాయి. 6 సంవత్సరముల ఈ రవిమహర్దశాకాలాన్ని అధిగమించడానికి రుద్రపాశుపత హోమం చేయించడం నిత్యం సూర్యాష్టకం పఠించడం చెప్పదగినవి. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి గురుమహర్దశలో ఆర్థిక ఇబ్బందులు, నిరంతర ఋణబాధ, అనారోగ్యం, రావలసిన ప్రయోజనాలు చేతికి అందకపోవుట, ఎంతకూ తెగనటువంటి విరోధాలు, సువర్ణ నష్టం, ఆస్తి నష్టం, జీవితభాగస్వామితో విభేదాలు, పిల్లలు అదుపు తప్పిపోవుట, బంధువులలో అనుమానాలు, ఎంతగా ప్రయత్నించినా వివాహం కాకపోవుట, సమాజంలో ఒక సానుభూతి వాతావరణంతో కూడిన ఒక మంచి పేరు కలగడం, పంటినొప్పి, మధుమేహం వంటి అనారోగ్యాల వలన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. 16 సంవత్సరాల ఈ గురుమహర్దశా కాలాన్ని అధిగమించడానికి నిత్యం సుదర్శన కవచం పఠించడం, విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం, సుదర్శన హోమం చేయించడం చెప్పదగినది. ఈ రాశి వారికి జన్మ రాశ్యాధిపతి అయినటువంటి శుక్రమహర్దశలో ఎక్కువగా అనుకూల ఫలితాలే సంప్రాప్తిస్తాయి. కోరిన స్త్రీని వివాహం చేసుకొనుట, సంతాన ప్రాప్తి, విలాసవంతమైన జీవితము, స్థిరమైన ఉద్యోగము, నిలకడ కలిగిన సంపాదన, బంధువుల ఆస్తులు

కలిసి వచ్చుట, సహోదరీ వర్గం వల్ల మేలు జరుగుట, భార్య మాటకు ఎదురు చెప్పలేకపోవుట, విదేశీ వ్యాపారంలో కలిసి వచ్చుట, విదేశాలలో చదువు, విదేశాలలో సంపాదన సంభవం. అధికారం కలిగిన వ్యక్తులు ఆంతరంగికులుగా మెలుగుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యపరమైన విషయాల్లో జాగ్రత్తలు అవసరం. మర్మావయవాలకు సంబంధించిన రోగాలు రావచ్చు. ప్రతి విషయంలోనూ స్త్రీల వల్ల, వాళ్ళ సలహాల వల్ల ప్రయోజనాలు కలుగుతాయి.

## వృశ్చికరాశి వారికి యోగించే దశలు -యోగించని దశలు

వృశ్చికరాశి వారికి గురు మహర్దశ, రవి మహర్దశ, కుజమహర్దశ, చంద్రమహర్దశ యోగిస్తాయి. శనిమహర్దశ, బుధమహర్దశ యోగించవు. రాహుమహర్దశ, కేతుమహర్దశ మధ్యస్త ఫలితాలను ఇస్తాయి. ఈ రాశికి యోగకారకుడైన గురుమహర్దశలో గౌరవమైన ఉద్యోగం, స్థిరమైన సంపాదన, వివాహ యోగ్యత, ముఖ్యమైన వారికి సలహాదారులు అవుట, విద్యాసంబంధమైన వ్యాపారాలు బాగా కలిసి వస్తాయి. పలుకుబడిని ఉపయోగించి శత్రువర్గాన్ని దొంగదెబ్బ తీస్తారు. ముఖాముఖి పోరాటం జరిపే మనోధైర్యం ఉండదు. పైకి ఆప్యాయత ఒలకపోస్తూ సమయం వచ్చినప్పుడు దెబ్బతీస్తారు. తన అనుచర వర్గంలో ఏ ఒక్కరిని పూర్తిగా ఎదగనివ్వరు. మేధావులుగా ప్రఖ్యాతి లభిస్తుంది. ఇక ఈ రాశికి యోగకారకుడైన రవిమహర్దశలో ధనప్రాప్తి, భూప్రాప్తి, అధికార ప్రాప్తి కలుగుతుంది. అనువంశిక ఆస్తులు వృద్ధి చెందుతాయి. తండ్రికి బాగా కలిసి వస్తుంది. అనారోగ్యం ఇబ్బంది పెడుతుంది. పోటీ పరీక్షలలో విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. పరిశోధనలలో పేరు వస్తుంది. న్యాయరంగంలో, రాజకీయరంగంలో మంచి వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది. ప్రతి విషయంలోనూ క్రమశిక్షణతో మెలిగి ఇతరులు కూడా క్రమశిక్షణతో ఉండాలని కోరుకుంటారు. వీళ్ళ అభిప్రాయాలను ఇతరుల మీద రుద్దడానికి విశ్వ ప్రయత్నం చేస్తారు. సమాజ సేవ పట్ల సద్భావన కలిగి సేవకు ముందు ఉంటారు. ఇక ఈరాశ్యాధిపతి అయినటువంటి కుజమహర్దశలో వ్యవహార సంబంధమైన విషయాలు లాభిస్తాయి. తమతమ శక్తి సామర్థ్యాలకు మించి ఎక్కువగా లబ్ది పొందుతారు. సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది. జీవితంలో చెప్పుకోదగిన మంచి మార్పులు వస్తాయి. ఎదుగుదల ఏవిధంగా ఏర్పడినది ఎవరికీ అర్థం కాదు. ప్రతి విషయంలోనూ అతిగోప్యంగా ఉంటారు. స్నేహితులను, ఆత్మీయులను నమ్మరు. కుటుంబ వ్యవహారాలను పట్టించుకోరు. ధన సంపాదనే ధ్యేయంగా శ్రమిస్తారు. దానధర్మాలకు చాలా దూరంగా ఉంటారు. స్నేహితులను ఆదుకున్నా అందువల్ల చెడే జరుగుతుంది. కీళ్ళు, పాదాలు, ఎముకలకు సంబంధించిన అనారోగ్య ఇబ్బందులు ఏర్పడతాయి. ఇక చంద్రమహర్దశలో సహోదర, సహోదరీ వర్గానికి అండదండలుగా ఉంటారు. భాగస్వామ్య వ్యాపారాలలో నష్టపోతారు. సొంతంగా చేసే వ్యాపారాలలో లాభపడతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా కష్టపడి స్థిరత్వం సాధిస్తారు. విదేశాలలో చదువు–ఉద్యోగం లభిస్తాయి. విదేశీ ద్రవ్యాన్ని విశేషంగా ఆర్జిస్తారు. గతించిపోయిన పెద్దల పేరుమీద చెప్పుకోదగిన మంచి కార్యక్రమాలు చేస్తారు. ప్రతి విషయంలోనూ ఎప్పుడూ అప్రమత్తతగా ఉంటారు. ఏదో ఒక అభద్రతాభావం పట్టి పీడిస్తుంది. పాలు,వెన్న వ్యాపారాలు, మిఠాయి వ్యాపారాలు జలసంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. క్రమమైన అభివృద్ధి ఏర్పడుతుంది. ఇక ఈ రాశికి మధ్యస్త ఫలితాలను ఇచ్చే రాహుమహర్దశలో జూదం వల్ల నష్టపోతారు. సమాజంలో దుర్వ్యసనాలు కలిగిన వ్యక్తిగా ముద్రపడతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా నీతి నిబద్ధతలేని వ్యక్తిగా ముద్రపడతారు. స్పెక్యులేషన్ లాభించదు. కుటుంబ పురోగతి బాగుంటుంది. దూరప్రాంతాలకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. స్థిరాస్తులను కాపాడుకుంటారు. ఏకాంత జీవితం గడుపుతున్నామన్న భావన మనస్సును కలిచివేస్తుంది. మొత్తం మీద లాభనష్టాలు ఈ దశలో సరిసమానంగా ఉంటాయి. ఈ రాశికి మధ్యస్త ఫలితాలు ఇచ్చే కేతుమహర్దశలో నమ్మక ద్రోహానికి గురి అవుతారు. పూజలు, పునస్కారాలు, యజ్ఞయాగాది క్రతువులు శ్రద్ధగా నిర్వహిస్తారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులకు సన్నిహితులు అవుతారు. అయితే ఆ సాన్నిహిత్యం లాభించేదిగా ఉండదు. విద్యాసంబంధమైన విషయాలు బాగుంటాయి. ఇక ఈ రాశికి యోగకారకుడు కానటువంటి శుక్రమహర్దశలో వైవాహిక సంబంధమైన ఇబ్బందులు, ధననష్టం, కుటుంబంలో అశాంతి, వ్యాపార నష్టం, చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభించకపోవుట, బంధువులతో విభేదాలు, దురభ్యాసాలు, వ్యసనాలు అనువంశిక ఆస్తులు తరిగిపోవుట, ప్రేమ వివాహాలు విఫలం చెందుట, ఏకాంత జీవితం, కళాకారుడుగా గుర్తింపు లభించకపోవుట, సినీ పరిశ్రమ లాభించక పోవుట, స్థిరత్వం లేని జీవనం, నైతికబాధ్యతలు మోయవలసిన పరిస్థితి ఏర్పడతాయి. 20 సంవత్సరముల ఈ శుక్ర మహర్దశాకాలాన్ని అధిగమించడానికి ఇంద్రాణీ రూపు ధరించడం, నిత్యం మహాలక్ష్మీదేవిని పూజించడం, భృగుపాశుపత హోమం చేయించడం చెప్పదగినవి. ఇక ఈరాశికి యోగకారకుడు కానటువంటి శని మహర్దశలో జీవనం కష్టంగా పరిణమిస్తుంది. పురోగతి మందగమనంలో ఉంటుంది. సాంకేతిక విద్యలో రాణిస్తారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కూడా లాభిస్తుంది. వాహన ప్రమాదాలు, ప్రతిచిన్న విషయానికి కూడా అధికంగా శ్రమించవలసి రావడం, ఉద్యోగంలో బదిలీవేటు, అదృష్టానికి దూరంగా కాలం గడుస్తుంది. మొత్తం మీద ఈ దశలో శ్రమకు తగిన ఫలితాలు రాకపోయినా ఏదోవిధంగా కాలాన్ని వెళ్ళదీస్తారు. జీవిత లక్ష్య సాధనకు దూరంగా ఈ దశ నడుస్తుంది. 19 సంవత్సరాల ఈ శని మహర్దశా కాలాన్ని దాటుకోవడానికి నిత్యం కాలభైరవాష్టకం పఠించడం, శనికి శనివారం నాడు తైలాభిషేకం చేయించడం, సంవత్సరానికి ఒకసారైనా రుద్రహోమం చేయించడం చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి బుధమహర్దశలో వ్యాపార నష్టం, భాగస్వాములను మోసం చేయుట, అనువంశిక ఆస్తుల నష్టం, స్వార్జిత నష్టం, చర్మవ్యాధులు, జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు బాధించుట, సంభవం. మంచి ఆలోచనలు అమలు చేయాలని భావిస్తారు. తెలివితేటలతో మెరుగైనటువంటి కొన్ని ప్రాజెక్టులను నిర్వహించాలని భావిస్తారు. కానీ మీ ఆలోచనా విధానాలు, మేధస్సు ఇతరులచే దొంగిలింపబడతాయి. ప్రతిచోటా నిరాశ, నిస్పృహలు ఏర్పడతాయి. లేని ఓర్పుని, క్రమశిక్షణను అరువు తెచ్చుకొని జీవిస్తారు. సౌమ్యమైన వ్యక్తిగా పేరు గడిస్తారు. అకౌంట్స్‌లో

మంచి ప్రావీణ్యం కలిగి సమాజంలోని పెద్దల దగ్గర అభిమానాన్ని సంపాదిస్తారు. లెక్కలను తారుమారు చేయడంలో ఎంతో ప్రజ్ఞ కలిగి ఉంటారు. సమాజంలో పేరుగాంచిన ముఖ్యులు, జీవనానికి ఇబ్బంది లేకుండా ఆదుకుంటారు. 17 సం॥రాల ఈ బుధమహర్దశాకాలాన్ని దాటుకోవడానికి నిత్యం విష్ణు సహస్రనామ పారాయణ, శ్రీ వేంకటేశ్వర వజ్రకవచం పఠించడం చెప్పదగిన సూచన.

### ధనుస్సురాశి వారికి యోగించే దశలు - యోగించని దశలు

ధనుస్సురాశి వారికి రవి, కుజ, గురు గ్రహములు యోగకారకులు, చంద్ర, బుధులు, మధ్యస్త యోగకారకులు,రాజయోగ కారకుడు కుజుడు, ఈ రాశికి శుక్రుడు అవయోగ కారకుడు, రాహు, కేతువులు, యోగకారకులు. శని, మధ్యస్త యోగ కారకుడు. ఈ రాశి యోగకారకుడైన కుజ మహర్దశలో కుటుంబ వృద్ధి, విద్యా వృద్ధి, ఆరోగ్య వృద్ధి, సమాజంలో మంచి స్థానము, స్థిరచరాస్థుల కొనుగోలు, వృత్తి, ఉద్యోగాల పరంగా మంచి నిపుణత, సమాజంలో పేరు లభిస్తాయి. ఏదైనా ఒక విద్యలో ప్రావీణ్యత కలిగి, ఒక ప్రాంతంలో ప్రఖ్యాతి చెందుతారు. అహంకారము, కోపము, స్త్రీ వ్యసనము, ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి. గ్రూపు రాజకీయాలు లాభిస్తాయి. శత్రువులని ఎదుర్కొనడానికి దండోపాయాన్ని ఉపయోగించుకుంటారు.రహస్యమైన వ్యూహారచనలు చేస్తారు. తనవల్లకాని పనిని మరొకరి ద్వారా నెరవేర్చుకుంటారు. ఈ రాశికి యోగకారకుడైన రవిమహర్దశలో కీర్తి ప్రతిష్ఠలు సంపాదిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నత స్థితిని సాధిస్తారు. రాజకీయ పదవి, రాజకీయ పలుకుబడి సాధిస్తారు. దానధర్మాలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. పుత్ర సంతాన ప్రాప్తి, జాతీయ స్థాయి అవార్డులు, బిరుదులు మొదలైన అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఈదశలో మంచి ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం లభిస్తాయి. ఆరోగ్యపరంగా ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తారు. ఈ రాశికి మధ్యస్త యోగ కారకుడైన చంద్రమహర్దశలో తల్లికి అనారోగ్యం, తల్లివైపు బంధువులతో విరోధాలు, స్త్రీలకు సంబంధించిన సమస్యలు ఇబ్బంది పెడతాయి. మనోధైర్యం కోల్పోవుట, ఆస్తమా, ఎలర్జీ, సైనస్ మొదలగునవి బాధిస్తాయి. స్పెక్యులేషన్ వ్యాపారాలు లాభిస్తాయి. దూరప్రాంతాలకు సంబంధించిన అంశాలు, విదేశాలలో చదువుకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. దూరదృష్టితో భవిష్యత్తు దృష్టిలో వుంచుకొని తీసుకునే నిర్ణయాలు గొప్పగా లాభిస్తాయి. చాలా మందికి చాలా విషయాలలో ఆదర్శ ప్రాయంగా నిలుస్తారు. కళా, సాహిత్యరంగాలలో మంచి గుర్తింపు లభిస్తుంది. మేధావిగా ప్రఖ్యాతి లభిస్తుంది. ఈదశలో మంచి ఫలితాలు సాధించడానికి చంద్రగ్రహ జపం, మహాలక్ష్మీ హోమం, చేయడం చెప్పదగిన సూచన. ఈ రాశికి మధ్యస్త యోగకారకుడైన బుధమహర్దశలో, వృత్తి, ఉద్యోగాల పరంగా ఒడిదుడుకులు సంప్రాప్తిస్తాయి. మధ్యవర్తి సంతకాలు పెట్టి నష్టపోతారు. శక్తి-సామర్థ్యాలకు తగిన స్థానం లభించదు. ఉన్న స్థానంలో పటిష్ఠంగా ఉండగలుగుతారు. సొంతంగా చేసే వ్యాపారాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభించవు. విద్య సంబంధమైన సంస్థలు స్థాపించి లబ్ధి పొందుతారు. కమిషన్ వ్యాపారాలలో లాభాలు పొందగలుగుతారు. వాక్ చాతుర్యంతో మధ్యవర్తిత్వం వహించి మంచి ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పురోగతి, సంతాన పురోగతి, అనుకూలంగా ఉంటుంది. ఎక్కువగా పొదుపుపై దృష్టి సారిస్తారు. విష్ణుభక్తి కల్గి ఉంటారు. కొంత అసంతృప్తి ఉన్నా ..... జీవన గమనం సజావుగానే ఉంటుంది. 17 సంవత్సరాల ఈ బుధమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి సంవత్సరానికి ఒక్కసారైనా సుదర్శన హోమం చేయించడం చెప్పదగిన సూచన. ఈ రాశి వారికి మధ్యస్త యోగకారకుడైన శని మహర్దశలో స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. కనీస జీవనానికి ఇబ్బందులు లేకుండా గడుపుతారు. మోకాళ్ళు, ఎముకలకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. నమ్మకస్తులైన సేవకా జనాన్ని ఏర్పరచుకుంటారు. కుల,మత, వర్గ విచక్షణ వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల, నష్టపోతారు. ప్రభుత్వపరంగా చేసే చట్టాల వల్ల పరోక్షంగా నష్టపోతారు. సహోదర వర్గంతో విభేదాలు సంప్రాప్తిస్తాయి. సంతాన విషయమై దిగులు, చింత అలుముకుంటుంది (కొద్దికాలం). నైతిక బాధ్యతలు నెరవేర్చడానికి స్వార్జితాన్ని ఖర్చు పెడతారు. శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. కుటుంబానికి ఎంతో సేవ చేస్తారు. సమాజానికి కూడా సేవ చేస్తారు. ఈ సేవకు ప్రతిఫలంగా మిగిలేది విమర్శలు మాత్రమే. ఒడిదుడుకులు ఎదురైనా మీ ఉనికిని కాపాడుకోగలుగుతారు. ఆత్మసంతృప్తి కలిగి ఉంటారు. ఈ రాశి యోగకారకుడు రాశ్యాధిపతి అయిన గురుమహర్దశ కాలంలో జీవనభృతి ఏర్పడుతుంది. శక్తి, సామర్థ్యాలు పాండిత్యం వృద్ధిలోకి వస్తాయి. ఆధ్యాత్మిక భావాలు ఎక్కువగా ఉంటాయి. సమాజంలో అన్ని విధాలుగా మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. అయితే కుటుంబపరంగా విషయాలు అంత అనుకూలంగా ఉండవు. సంతాన పరంగా అపఖ్యాతి ఏర్పడవచ్చు. 16 సంవత్సరాల ఈ గురుమహర్దశ కాలాన్ని దాటుకోవడానికి నిత్యం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్మరించడం చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి శుక్రమహర్దశలో వృత్తి-ఉద్యోగాలపరంగా సంకటస్థితి, అనారోగ్యం, ఆర్థిక బాధలు, శత్రుపీడ, స్థిరాస్తులు కోల్పోవుట, మొదలగునవి సంప్రాప్తిస్తాయి. ధనుస్సురాశి వారికి ఈ దశాకాలం కఠినమైన అగ్నిపరీక్ష. 20 సం॥రాల ఈ శుక్రమహర్దశాకాలాన్ని అధిగమించడానికి ఆయుష్షుహోమం, అపమృత్యుహోమం, అష్టలక్ష్మీ హోమం, రుద్రకవచాన్ని నిత్యం పఠించడం చెప్పదగిన సూచన. మేడి సమిధలతో సంవత్సరానికి ఒక్కసారైనా శుక్రగ్రహ హోమం చేయించాలి. రాహుదశా కాలంలో క్రమంగా అభివృద్ధి కలుగుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. విదేశీయాన లాభం కలుగుతుంది. అనువంశిక ఆస్తులు లాభిస్తాయి. 18 సం॥ ఈ రాహుదశా కాలాన్ని దాటుకోవడానికి, మరింత అభివృద్ధి సాధించడానికి, చండీహోమం చేయడం చెప్పదగిన సూచన. ఈ రాశికి కేతు మహర్దశ కాలంలో దైవానుగ్రహం వల్ల అనేక కార్యక్రమాలు విజయవంత మవుతాయి. ఆధ్యాత్మిక ప్రసంగవేత్తగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. మంత్రానుష్ఠానం, ఇష్టదేవతా ప్రార్థన కొండంత అండగా నిలుస్తాయి. గణపతి పూజ, విశేషంగా మేలు చేస్తుంది. పోటీ పరీక్షలు, విద్యసంబంధమైన విషయాలు అనుకూలిస్తాయి. 7 సం॥రాల ఈ కేతుమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి సంవత్సరానికి ఒక్కసారైనా గణపతి హోమం చేయించడం చెప్పదగిన సూచన.



www.mulugu.com

## మకరరాశి వారికి యోగించే దశలు - యోగించని దశలు

ఈ రాశివారికి గురువు, రవి, కుజ, దశలు యోగదాయకము కావు. చంద్రుడు మధ్యస్థయోగకారకుడు. శని, శుక్ర, బుధ దశలు యోగిస్తాయి. శుక్రుడు మరింత యోగకారకుడు. రాహు-కేతువులు మధ్యస్థయోగ కారకులు. ఈ రాశివారికి గురుమహర్దశ కాలంలో స్వల్పమైన కారణాల వల్ల విద్యాయోగ భంగం అవుతుంది. ఆరోగ్య ఆర్థిక సమస్యలు ఇబ్బందిపెడతాయి. స్నేహితుల వల్ల అనుచరగణం వల్ల నష్టపోతారు. జీవన శైలిలోనే మార్పు వస్తుంది. మేధస్సుకు, శక్తి సామర్థ్యాలకు సరియగు గుర్తింపు లభించదు. అందరికీ ఉపయోగపడడం తప్ప ఇతరుల వల్ల ప్రయోజనాలు శూన్యం. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు నిష్కారణంగా వ్యతిరేక భావం పెంచుకుంటారు. స్నేహానికి ప్రాధాన్యతనిచ్చి కుటుంబ సభ్యులను దూరం చేసుకుంటారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేరు. 16 సంవత్సరాల ఈ గురుమహర్దశా కాలం కఠిన పరీక్షే! ఈ దశాకాలాన్ని దాటుకోవడానికి గురుగ్రహ జపం చేయించి దానాలు ఇవ్వడం, గోసేవ చేయడం, విష్ణువుని ఆరాధించడం చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి కుజమహర్దశలో లిటిగేషన్ వ్యవహారాలు, ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన విషయాల్లోను, స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లోనూ నష్టపోతారు. సహోదర, సహోదరీ వర్గం వల్ల నష్టపోతారు. ధైర్యం చేసి చొరవతో కొన్ని చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించి లాభపడగలుగుతారు. పట్టుదల, ధైర్యం, జీవనానికి ఇబ్బంది లేకుండా నడిపిస్తుంది. 7 సం॥రాల ఈ కుజమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి అంగారకహోమం చేయించుట, శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించుట చెప్పదగిన సూచన. ఈ రాశివారికి రవి మహర్దశా కాలంలో అవమానాలు ఎదురవుతాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా ఒడిదుడుకులు సంభవిస్తాయి. బంధుమిత్రులలో తగినంత గౌరవం ఉండదు. మనస్సులోబాధ చెప్పుకోవడానికి ఆత్మీయులు, ఆంతరంగికులు కరువవుతారు. ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. ప్రభుత్వ అధికారుల వేధింపులు, కోర్టు సమస్యలు, మనోభీతి ఏర్పడతాయి. అయితే పట్టుదలతో అన్ని సమస్యలను ఓర్పుగా ఎదుర్కొంటారు. కష్టపడి ఉనికిని కాపాడుకోగల్గుతారు. 6 సం॥రాల ఈ రవి మహర్దశా కాలాన్ని దాటుకోవడానికి సూర్యాష్టకం పఠించుట రవిగ్రహ జపం చేయించి దానాలు ఇవ్వడం, రుద్రపాశుపతహోమం చేయించడం చెప్పదగిన సూచన. ఈ రాశివారికి మధ్యస్థ యోగకారకుడైన చంద్రమహర్దశలో అపనిందలు ప్రచారంలోకి వస్తాయి. కళా, సాహిత్యరంగాలలో గుర్తింపు లభిస్తుంది. భార్యతో, స్త్రీలతో విభేదాలు వస్తాయి. డైరీ వ్యాపారం, జలసంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. ప్రేమ వివాహాలు సఫలీకృతమవుతాయి. ఉపయుక్తమైన దూర ప్రయాణాలు లాభిస్తాయి. విదేశాలలో సన్మానం, ఉద్యోగం లభిస్తుంది. సమాజంలో కీర్తి, ప్రతిష్ఠలు లభిస్తాయి. తల్లికి సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉండవు. ఎంతశ్రమించినా, ఏమిచేసినా తల్లికి సంతృప్తి కలగదు. కోర్టు తీర్పులు వ్యతిరేకంగా రావచ్చు. సైంటిస్ట్‌గా మంచి ఖ్యాతి లభిస్తుంది. ఎలర్జీ, ఆస్తమా సంబంధమైన వ్యాధులు ఇబ్బంది కలిగిస్తాయి. 10 సం॥రాల ఈ చంద్రమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి చంద్రగ్రహ జపం, దానములు, అర్థచంద్రాకారంలో ఉండే చంద్రుని రూపుని దానం చేయాలి. మహాలక్ష్మీ హోమం చేయాలి. ఈ రాశి యోగకారకుడైన శుక్రమహర్దశలో విలాసవంతమైన జీవితంలో ప్రధానమైన అండగా ఉంటుంది. వారసత్వపు వృత్తులు, పౌరసత్వపు ఆస్తులు, కలిసి వస్తాయి. శరీర సౌందర్యానికి, అలంకారాలకు, ఆర్భాటాలకు ధనం ఖర్చు చేస్తారు. దుర్వ్యసనాలు అంటుకోవు. కాలక్షేపంగా ఎప్పుడో మద్యం సేవించేలాంటివి జరుగుతాయి. మంచి కళ కలిగి ఉంటారు. ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ వంటి ఉన్నత పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారు రాజకీయరంగంలో గొప్పగా రాణిస్తారు. మంత్రిపదవి చేపడతారు. చాలా ప్రాంతాలలో స్థిరాస్తులు కలిగి ఉంటారు. వృత్తి, ఉద్యోగాలపరంగా తిరుగులేనటువంటి పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తారు. సహోదరీ వర్గానికి, బంధువులకు సహాయం చేయలేరు. అందుకు పరిస్థితులు కలిసి రావు. ఈ రాశికి యోగకారకుడైన బుధమహర్దశలో ఆకస్మికంగా అదృష్టం కలిసి వస్తుంది. గ్రంథకర్తగా, డైరెక్టర్‌గా మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. జ్యోతిష్య వాస్తు శాస్త్రవేత్తగా మంచి పేరు వస్తుంది. సునాయాసంగా ఆస్తులు కలిసి వస్తాయి. సాహిత్యరంగంలో మంచి గుర్తింపు లభిస్తుంది. డాక్యుమెంట్స్‌లోని అంశాలు తారుమారు చేయడం ద్వారా లబ్ధి పొందుతారు. వడ్డీ వ్యాపారంలో విశేషంగా సంపాదిస్తారు. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీ సంబంధమైన విషయాలు అన్నీ అనుకూలిస్తాయి. శుభకార్యాలు చేయడానికి మాత్రం ఇబ్బంది పడతారు. అవి ఒక్కపట్టానా కుదరవు. ఈ రాశ్యాధిపతి, ఈ రాశికి యోగకారకుడైన శనిమహర్దశలో చిన్నగా జీవితం ఆరంభించి స్వయం కృషితో ఒక ఉన్నత స్థితికి రాగలుగుతారు. ఒక్కరోజులోనూ, ఒక్కరాత్రిలోనూ, ఒక సంవత్సరంలోనూ అదృష్టం కలిసి రాదు. మెల్లిమెల్లిగా, క్రమక్రమంగా వృద్ధి చెందుతారు. మేధావులుగా ప్రఖ్యాతి వహిస్తారు. సమాజాన్ని అర్థం చేసుకుంటారు. మనుష్యుల పోకడను చక్కగా చదవగల్గుతారు. ఇతరుల చేతిలో మోసపోరు. ఇతరులను మోసం చేయరు. నైతిక విలువలకు, దైవానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారు. తండ్రితో వైరం, తల్లితో అనుబంధం ఎక్కువగా ఉంటుంది. సాంకేతిక విద్యలోగానీ, ఏదైనా ఒక్క విద్యలో మంచి ప్రావీణ్యత కలిగి ఉంటారు. జనాకర్షణ వీరి సొత్తు. న్యాయవాద వృత్తిలో, రాజకీయాలలో రాణిస్తారు. పోరాటాలు చేయడంలో ముందు ఉంటారు. సమన్యాయం, సమధర్మం కోసం పాటు పడతారు. ఈరాశికి రాహు-కేతువులు మిశ్రమ ఫలితాలను ఇస్తారు. రాహువు కొంత మెరుగైన ఫలితాన్ని ఇస్తాడు. సంవత్సరములో ఒక్కసారైనా రుద్రహోమం చేయించడం చెప్పదగిన సూచన.

## కుంభరాశి వారికి యోగించే దశలు - యోగించని దశలు

ఈ రాశికి గురువు, రవి,చంద్ర,కుజ గ్రహ దశలు గొప్పగా యోగించవు. బుధ, శుక్రదశలు యోగిస్తాయి. ఈ రాశికి అధిపతి అయిన శనిదశ కూడా యోగవంతమైనదే. రాహు-కేతువులు మధ్యమ ఫలితాలను ఇస్తారు. రాహువు కన్నా కేతువు మంచి ఫలితాన్ని ఇస్తాడు. ఈ రాశికి

యోగకారకుడు కానటువంటి గురుమహర్దశలో పిత్రార్జిత నష్టము, బంధువుల్లోను, సంఘంలోనూ అవమానాలు, వైవాహిక సంబంధమైన ఇబ్బందులు, సంతానం వల్ల బాధలు, విలువైన ఆస్తిని చౌకగా అమ్ముకొనుట, ధననష్టం, సువర్ణ నష్టం, వ్యాపారంలో చేదు అనుభవాలు సంప్రాప్తిస్తాయి. చెప్పుకోదగిన విద్య, మేధస్సు, శక్తిసామర్థ్యాలు ఉంటాయి. గొప్పవాళ్ళకు సలహాదారులుగా రాణిస్తారు. జఠిలమైన సమస్యలను పరిష్కరించి ఇతరులకు లాభం చేకూరుస్తారు. శక్తిసామర్థ్యాల మీద, దైవం మీద విశేషమైన గురి ఉంటుంది. అందుకే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని లెక్కపెట్టరు. చిన్నచిన్న ఆలోచనలు వుండవు. పెద్దపెద్ద ఆశలు, ఆశయాలు ఉంటాయి. మహోన్నతమైన ఆశయాలు సాధించుకోవాలని దృఢనిశ్చయంతో ఉంటారు. అయితే గురుమహర్దశలో ఇవి ఏమి సాధ్యం కావు. ఇతరులకు సేవ చేసి చేతులు కడుక్కొని బయటకు రావడం, అపనిందల పాలు కావడం జరుగుతుంది. 16 సం॥రాల ఈ గురుమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి సంవత్సరానికి ఒక్కసారైనా గురుగ్రహ జపం చేయించి, దానాలు ఇవ్వడం, ప్రతినెల 2 కిలోల ఉలవలు గోశాలలో ఇవ్వడం చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకరం కానటువంటి రవిమహర్దశలో సమస్యలు వస్తాయి గాని వాటిని దాటుకోగల్గుతారు. రవి సంపూర్ణమైన పాప ఫలితాలను ఇవ్వడు. సమస్యలకు ప్రత్యామ్నాయ మార్గాలు దొరుకుతాయి. వైవాహిక జీవితంలో స్వల్ప ఒడిదుడుకులు, ఉన్నత విద్య చదువుకున్నప్పటికి దానికి తగిన స్థానం లభించకపోవుట, కీలకమైన అధికార బాధ్యతలు అప్పగించుట, బాధించుట, నిర్మొహమాట శైలి, నీతి, నిజాయితీ ధర్మం అవినీతి రహితమైన నడవడిక కలిగి ఉంటారు. 6 సం॥రాల ఈ రవి మహర్దశా కాలాన్ని ఎదుర్కొనడానికి రవిగ్రహ జపం చేయించి గోధుమలు దానం ఇవ్వడం చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి చంద్రమహర్దశలో ఆరోగ్యపరమైన సమస్యలు, గృహ కలహాలు, తల్లి ఆరోగ్యం ఆందోళన కల్గించుట ఇచ్చిన ధనం చేతికి రాకపోవుట, ఋణబాధ, మానసిక వత్తిడి, సహజ సిద్ధంగా నిద్రపట్టకపోవుట, అధికారుల వేధింపులు, సివిల్, క్రిమినల్ కేసులు ఉద్యోగములో ఒడిదుడుకులు సంప్రాప్తిస్తాయి. 10 సం॥రాల ఈ చంద్రమహర్దశలో కాలాన్ని దాటుకోవడానికి కలువ పువ్వులతో శ్రీమహాలక్ష్మీ హోమం, రుద్రహోమం ప్రతి సంవత్సరము నిర్వహించుట చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి కుజమహర్దశలో స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు, వ్యతిరేక కోర్టు తీర్పులు, అసాంఘిక శక్తుల వల్ల ఇబ్బందులు, ప్రయాణాలలో ప్రమాదాలు, నిష్కారణమైన తగాదాలు, వివాదాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, సంతానం మాట వినకపోవుట, సాంకేతిక విద్యలో రాణింపు, భూములు కొనుగోలు చేయడం వల్ల లాభం. యంత్రవాహనాల వల్ల లాభం. సహోదర, సహోదరీ వర్గం అండ లభించుట, క్రీడలలో ఓ మాదిరి రాణింపు మొదలగునవి సంప్రాప్తిస్తాయి. 7 సం॥రాల ఈ కుజమహర్దశా కాలాన్ని ఎదుర్కొనడానికి సుబ్రహ్మణ్యస్వామి వారికి అర్చన, అంగారకహోమం చేయించడం చెప్పదగిన సూచన. ఈ రాశి వారికి యోగించే బుధమహర్దశలో, సమాజంలో కీర్తి ప్రతిష్ఠలు, అనువంశిక ఆస్తులు వృద్ధి చెందుట, సివిల్ సర్వీసులలో ఉత్తీర్ణత, చార్టెడ్ అకౌంటెంట్‌గా ప్రఖ్యాతి, అధికారం గల ఉద్యోగము, శుభకార్యాలు చేయుట, సంతాన పురోగతి, ప్రభుత్వంలో పలుకుబడి, వ్యాపార లాభము మొదలైనవి సంప్రాప్తిస్తాయి. ఈ రాశి వారికి యోగించే శుక్రమహర్దశలో జీవితాశయం, జీవితాశయ సాధన, అందము, ఆరోగ్యము, ఇష్టమైన పెళ్ళిచేసుకొనుట, అన్యోన్యదాంపత్యము, వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో స్థిరత్వం, విలాసవంతమైన జీవితము, స్త్రీ సంతానాభివృద్ధి, స్త్రీల వల్ల ప్రయోజనాలు సిద్ధించుట, ఉన్నతాధికారం, రాజకీయ పదవి, కళాకారుడిగా రాణించుట, సినిమా, టివి మొదలైన రంగాలలో విజయప్రాప్తి. జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించుట, సమాజ సేవ మొదలైన ఫలితాలు సంభవిస్తాయి. సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించగల శక్తి కలిగి ఉంటారు. ఈ రాశికి అధిపతి యోగకారకుడైన శని మహర్దశలో శత్రువర్గం బలహీనపడతారు. అన్ని రకాల పోటీలలో విజయం సాధించగలుగుతారు. జరిగిన అవమానానికి, మోసానికి తగిన ప్రతీకారం చేయగల్గుట, ప్రజలలో ప్రఖ్యాతి, రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు లభించుట, అన్ని విషయాలు ఏకపక్షంగా అనుకూలించుట, పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధించుట, స్థిరాస్తులు అభివృద్ధి చెందుట, సాంకేతిక విద్యలో అత్యున్నత స్థాయిలో రాణించుట మొదలైనవి సంప్రాప్తిస్తాయి. 19 సం॥రాల ఈ శనిమహర్దశా కాలాన్ని దాటుకోవడానికి మరింత మంచి ఫలితాలను సాధించడానికి శనిస్తోత్రం, కాలభైరవాష్టకం పఠించుట చెప్పదగిన సూచన. ఈ రాశివారికి మధ్యస్థ ఫలితాలు ఇచ్చే రాహు, కేతువుల దశలలో స్వల్పమైన ఒడిదుడుకులు ఏర్పడినా చెప్పుకోదగిన స్థాయిలో కష్టనష్టాలు ఉండవు. జీవితానికి ఉపయోగపడే కొన్ని అనుభవాలను చవిచూస్తారు. రాహుమహర్దశలో కనకదుర్గాంబ అష్టోత్తరం పఠించుట కేతుమహర్దశలో నిత్యం గణపతి పూజ చేయుట చెప్పదగిన సూచన.

## మీనరాశి వారికి యోగించే దశలు - యోగించని దశలు

ఈ రాశివారికి శుక్ర, శని, రవి, దశలు యోగించవు. బుధ, చంద్రదశలు మధ్యస్త ఫలితాన్ని ఇస్తాయి. గురు, కుజ, దశలు యోగాన్ని ఇస్తాయి. రాహు-కేతువుల దశలు బాగుంటాయి. విశేషించి కేతుమహర్దశ బాగుంటుంది. ఈ రాశ్యాధిపతి అయిన గురువు కూడా యోగదాయకుడే ఈ రాశికి యోగకారకుడు అయినటువంటి గురు మహర్దశలో శక్తి సామర్థ్యాలు, విద్య, మేధస్సు, నేర్పరితనము, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. జీవితం క్రమంగా వృద్ధి చెందుతుంది. ధనాదాయాలు, శాఖోపశాఖలుగా విస్తరిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలలో అఖండమైన పురోగతి సాధిస్తారు. చదువుకొనడానికి శక్తిలేని పరిస్థితులు ఏర్పడినా బహు విధాలుగా శ్రమించి విద్యావంతులు అవుతారు. ఆర్థికంగా బలోపేతులు అవుతారు. కుటుంబాన్ని క్రమశిక్షణతో నడిపిస్తారు. కుల, మత, వర్గ విచక్షణలు కలిగి ఉంటారు. సాంప్రదాయాలకు, ఆచరణలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. తిరుగులేని వ్యక్తిగా, శక్తిగా నిలుస్తారు. అయితే స్వజనులు చేసిన ఒక పని వల్ల మానసికంగా ఎంతో వేదన చెందుతారు. సనాతన ధర్మాన్ని, కాపాడటానికి విశేషంగా కృషి చేస్తారు. ఆదర్శవంతమైన వ్యక్తిగా

నిలుస్తారు. ఈ రాశివారికి యోగించే కుజమహర్దశలో ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. లక్షలు, కోట్లు విలువచేసే స్థిరాస్తులను అచిరకాలంలోనే పొందగలుగుతారు. సహోదర వర్గం, బంధువర్గం యొక్క అండదండలు లభిస్తాయి. పెద్దగా ప్రాముఖ్యత లేని వ్యక్తిగా సంఘంలో చలామణి అవుతారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, అసాంఘిక శక్తుల సహాయసహకారాలతో ఎవరికీ తెలియకుండా రహస్యంగా కోటానుకోట్లు సంపాదిస్తారు. కోర్టులో ఉన్న కేసులన్నీ తారుమారు చేస్తారు. ప్రముఖ వ్యాపార కూడళ్ళు, షాపింగ్ కాంప్లెక్సులు సంపాదించుకుంటారు. శక్తివంతమైన అనుచర వర్గం, దురభ్యాసాలు కలిగి ఉంటారు. ఈ రాశికి మధ్యస్త యోగకారకుడైన చంద్రుడు,సాంస్కృతిక రంగంలో, సినీరంగంలో రాణింపు ఇస్తాడు. పూర్ణచంద్రుడైతే సంపూర్ణ శుభఫలితాలు. క్షీణచంద్రుడైతే అర్ధ ఫలితాలు ఇస్తాడు. ధనాన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారు. విచ్చలవిడిగా దుర్వ్యసనాలకు ఖర్చు పెడతారు. మంచి అవకాశాలు వస్తాయి. వ్యక్తిగత ప్రవర్తనలో ఉన్న లోపాల కారణం చేత అవకాశాలను చేజార్చుకుంటారు. శత్రువర్గం వల్ల, పోటీ వర్గం వల్ల నష్టపోతారు. అపఖ్యాతి, అపనిందలు సంప్రాప్తిస్తాయి. జీవితంలో నిలద్రొక్కుకునే సమయంలో ఈ ఆటంకాలు ఏర్పడతాయి. 10 సం॥రాల ఈచంద్రమహర్దశా కాలాన్ని అధిగమించడానికి చంద్రగ్రహజపం, దానాలు రుద్రపాశుపత హోమం, మహాలక్ష్మీహోమం నిత్యం మహాలక్ష్మీదేవి పూజ చేయాలి. ఈ రాశికి మధ్యస్తయోగ కారకుడైన బుధమహర్దశలో విద్యాయోగం బాగుంటుంది. అయితే జ్ఞాపకశక్తి తగ్గడం ఆటంకముగా మారుతుంది. బంధువులతో విరోధాలు, డాక్యుమెంట్స్‌లో లోపాల వల్ల ఆస్తి నష్టపోవడం, మీ ఇంట్లో మీ పెత్తనం సాగకపోవడం, ఓ అతిథిగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. జీవితభాగస్వామి చేసే పనులతో, నిర్ణయాలతో ఏకీభవించలేక, విభేదించలేక ప్రేక్షకపాత్ర వహించవలసి ఉంటుంది. దేశ పురోగతికి ఆలోచనా విధానాలకు భార్య అడ్డుకట్ట అవుతుంది. నౌకర్ల మాటకు ఇచ్చిన విలువ కూడా మీ మాటకు వుండదు. గ్రంథకర్తగా మంచిపేరు ప్రఖ్యాతులు వస్తాయి. అధ్యాపకుడిగా అఖండ కీర్తి లభిస్తుంది. విద్యా విషయాలపైన పరిజ్ఞానం, వాటిని బోధించే విషయంలో వాక్చాతుర్యం, అద్భుతంగా ఉంటుంది. అఖండమైన పేరు ప్రఖ్యాతులు వస్తాయి. ఆర్థిక పరిస్థితులు క్రమక్రమంగా వృద్ధి చెందుతాయి. మీరు ఇష్టపడని వ్యక్తులు, మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును అనుభవిస్తారు. పరువు ప్రతిష్ఠల కోసము, వాదోపవాదాలు, తగాదాలు మానుకుంటారు. జీవితంలో నైరాశ్యం ఏర్పడుతుంది. 17 సం॥రాల ఈ బుధమహర్దశాకాలాన్ని దాటుకోవడానికి మన్యుసూక్తహోమం, సుదర్శనహోమం చేయాలి. బుధ గ్రహ జపం చేయించి దానాలు ఇవ్వాలి, గోదానం చేయాలి. ఈ రాశికి యోగకారకుడు కానటువంటి రవి మహర్దశలో అధికార యోగం,వృత్తి, ఉద్యోగాల పరంగా అస్థిరత్వం, గౌరవభంగము, ఋణబాధ, పెట్టుబడి పెట్టిన ధనం మునిగిపోవుట, స్పెక్యులేషన్ వల్ల ప్రభుత్వ అధికారుల వల్ల చిక్కులు, కోర్టు వివాదాలు మధ్యవర్తి వివాదాలు సంభవం. పరిశోధనాత్మక విషయాల్లోనూ.... సాహిత్య కళారంగాలకు సంబంధించిన అంశాల్లోనూ ప్రభుత్వ అవార్డులకు సంబంధించిన విషయాల్లో అనుకూల ఫలితాలు వస్తాయి. తండ్రి వైపు బంధువులతో విరోధాలు ఏర్పడతాయి. 6 సం॥రాల ఈ రవి మహర్దశ కాలాన్ని ఎదుర్కొనటానికి నిత్యం శివార్చన చేయుట, ప్రతి సోమవారం శివాలయంలో రుద్రాభిషేకం చేయించుట చెప్పదగిన సూచన. రవి ఏకాదశ రుద్రులలో ఒక్కడు. కనుక ఈ సూచన చేయడం జరిగింది.

ఈ రాశికి యోగకారకుడు కానటువంటి శుక్రమహర్దశలో వ్యాపార నష్టము, అనువంశిక ఆస్తులు అమ్ముకొనుట, స్థిరత్వం లేకుండా అనేక ఉద్యోగాలు మారుట, జీవితభాగస్వామితో విభేదాలు, విడిపోవుట, స్త్రీ సంతాన ప్రాప్తి, సివిల్ క్రిమినల్ కేసులు, నిందలు, ఆరోపణలు, అసత్య ప్రచారాలు, అనారోగ్యం ఇబ్బంది పెడతాయి. 20 సం॥రాల ఈ శుక్రమహర్దశను ఎదుర్కొనడానికి భృగుపాశుపత హోమం చేయించాలి. శుక్రగ్రహ జపం చేయించి దానాలు ఇవ్వాలి. గోసంరక్షణ, గోశాలలో ఆవులకు ఆహారం సమర్పించుట చేయవలెను. శక్తి ఉన్నవారు కలువ పువ్వులతో మహాలక్ష్మీహోమం నిర్వహించుట చెప్పదగిన సూచన. ఈ రాశికి యోగ కారకుడు కానటువంటి శనిమహర్దశలో మంచి మంచి అవకాశాలు చేతివరకు వచ్చి జారిపోతాయి. స్వయం కృతాపరాధాల వల్ల, దుర్వ్యసనాల వల్ల నష్టపోతారు. బంధువులు (లేక) స్నేహితులు నమ్మించి మోసం చేస్తారు. స్థిరాస్తులు వ్యాపారాల విషయంలో ఇతరుల పెత్తనం అధికం అవుతుంది. సొంత ఇంట్లో కూడా ఇతరుల పెత్తనమే కొనసాగుతుంది. మీకు సంబంధంలేక పోయినా చట్టపరమైన సమస్యలు ఏర్పడతాయి. మోకాళ్ళ నొప్పులు, వెన్నెముక నొప్పి బాధిస్తాయి. కష్టపడి చదువుకొని మంచిర్యాంకులు సాధించి శక్తి సామర్థ్యాలు కలిగినప్పటికీ అవకాశాలు కలిసిరావు. ఉద్యోగము కోసం చేసే ప్రయత్నాలలో కూడా మోసం ఎదురవుతుంది. ఎన్ని కష్టాలు ఎదురైనా నైతిక ధర్మాన్ని వదలరు. తల్లిదండ్రులను, పెద్దలను ఉన్నంతలో బాగా చూసుకుంటారు. ఆదాయానికి మించిన ఖర్చు ఎప్పుడూ ఇబ్బంది పెడుతుంది. 19 సం॥రాల ఈ శనిమహర్దశ కాలాన్ని దాటుకోవడానికి సంవత్సరానికి ఒక్కసారైనా రుద్రహోమం చేయాలి. ప్రతి శనిత్రయోదశి నాడు శనికి తైలాభిషేకం చేయించాలి. నల్ల నువ్వులు దానం ఇవ్వాలి. ఇది చేయడం వల్ల కొంతలో కొంత ఉపశమనం లభిస్తుంది. ఈ రాశి వారికి కేతుమహర్దశ కాలంలో ఆకస్మిక అదృష్టం వస్తుంది. ఉన్నతమైన ఉద్యోగము, స్థిరచరాస్తులు, సంపాదించుకుంటారు. అందమైన, గుణవంతురాలైన భార్య, పుత్రప్రాప్తి, సమాజంలో గౌరవం, పలుకుబడి, శక్తి సామర్థ్యాలకు మించిన మంచి అవకాశాలు, మంత్ర సాధన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎక్కువగా చేయుట మొదలైనవి సంప్రాప్తిస్తాయి. ఈ రాశి వారికి రాహుమహర్దశ కాలంలో జీవితాశయం నెరవేరుతుంది. అధికార పదవి లభిస్తుంది. దూరప్రాంతాలకు, విదేశాలకు వెళతారు. విశేషంగా ధనార్జన చేస్తారు. దానగుణం కలిగి ఉంటారు.

**గమనిక :** – రాహు కేతువులు సమస్త ప్రభావాలు అనే పుస్తకంలో ఉన్న రాహుగ్రహ కవచం, కేతుగ్రహ కవచం అన్నిరాశుల వారు నిత్యం పఠించడం వలన మంచి ఫలితం ఉంటుంది.

k k k

## తెలుసుకోవలసిన ప్రాథమిక ఆధ్యాత్మిక విషయాలు

+ సూర్యాస్తమయం తదుపరి తులసి దళాలు, పుష్పాలు కోయరాదు.
+ అర్హతలు తెలుసుకొని తులసిదళాలు కోయాలి. పవిత్రతో కోయాలి.
+ పూలు ఫ్రిజ్‌లో వుంచి మరుసటి రోజుతో పూజించడం అదే విధంగా పాలు ఫ్రిజ్‌లో వుంచి మరుసటి రోజు దైవ కార్యాలకు ఉపయోగించడం పనికి రాదు.
+ స్నానానంతరం తలదువ్వుకొని, పౌడర్ రాసుకొని పూజకు కూర్చోవడం పనికి రాదు.
+ కుంకుమ పూజ చేసేటప్పుడు అమ్మవారి విగ్రహం, ఫోటోమీద కుంకుమ విసిరి విసిరి వేయడం చేయరాదు. (అమ్మవారి పాదాల మీదనే నెమ్మదిగా కుంకుమ పడేటట్లు పూజించాలి.)
+ బంగారు పట్టీలు, మట్టెలు ధరించకూడదు.
+ విష్ణుపూజలో కొండగోపు, జిల్లేడు పూలు, ఉమ్మెత్తపూలు, గిరిమల్లి, ఉమ్మెత్త, దిరిసిన బూరుగు పూలు నిషిద్ధము, గణపతి పూజలో తులసీదళాలు ఉపయోగించరాదు.
+ పూజకు ఉపయోగించబడిన పూలను చెత్త కుండీలలో వేయరాదు. తొక్కని చోట ఉంచాలి.
+ పూలమాలను త్రుంచి సగం దేవుడికి మిగతా సగం తలలో ధరించుట చేయరాదు.
+ సోమవారంనాడు మినహా మిగిలిన రోజులలో కోసిన మారేడు పత్రిని పూజానంతరము కడిగి మరల ఉపయోగించవచ్చును.
+ దేవతా విగ్రహాల ముఖం మీదకు వచ్చే విధంగా దీపారాధన చేయరాదు. ఒక ప్రక్కకు దీపారాధన ఉండాలి.
+ పురుషులు గాని, స్త్రీలు గాని దిగంబర స్నానాలు చేయరాదు.
+ కార్తీక మాసంలో వేడినీళ్ళ స్నానం అమంగళం.
+ ఇంట్లో ఎవరైనా ఊరికి బయలుదేరితే వాళ్ళు వెళ్ళిన వెంటనే స్నానం చేయరాదు. చాలా తప్పు.
+ పర్వదినాలలో సముద్ర స్నానం చేయాలి. మామూలు రోజులలో చేయకూడదు.(రామేశ్వరం ధనుష్కోటికి మినహాయింపు.)
+ గ్రహణం రోజున సంభోగం మిక్కిలి దోషం.
+ మీరు తీసుకున్న తాంబూలంను మరొకరికి ఇచ్చుట మంచిది కాదు.
+ షష్ట్యబ్దిమహము 60 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తిస్తుంది. ఇందులో ఉగ్రరథశాంతి ప్రధానమైనది.
+ సప్తతి మహము 70 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తించును. సప్తాగ్నుల సహితంగా 60 కలశాలలు స్థాపించి ఉగ్రరథశాంతి ప్రధానాంశము. అధిదేవతా – ప్రత్యధి దేవతాపూజ ముఖ్యమైనది.
+ పంచసప్తతి 75 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తించును. మహామృత్యుంజయ మంత్రము, హోమము ప్రధానమైనది.
+ సహస్రమాన చంద్ర దర్శనామహము 81 సంవత్సరములు నిండిన వారికి ఇది వర్తించును. పూర్ణపురుషులని అర్థము. సువర్ణాభిషేకమునకు అర్హత లభించును.
+ శత సంవత్సర మహము 100 సంవత్సరాలు నిండిన వారు అర్హులు. శతపత్రపద్మము వేసి పూర్ణకుంభం సమంత్రకంగా ఉంచాలి. ఇందులో శ్రీరామచరిత్ర – శ్రవణం ప్రధానమైనది.
+ చంద్ర, కుజులు కలిసిన ముహూర్తము పనికి రాదు.
+ అష్టమంలో చంద్రుడున్న ముహూర్తము నైదనతార ఫలము.(వ్యతిరేక ఫలితము అని అర్థము.)
+ శత్రువులను ఓడించడానికి సక్రమమైన ముహూర్తంలో కార్యం ప్రారంభించవచ్చు. శాస్త్రాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఓడించకూడదు.
+ తన గోత్రం గలిగిన స్త్రీని వివాహం చేసుకొన్న ఎడ ప్రాయశ్చిత్త క్రతువు చేయాలి.
+ పూజ చేసే సమయంలో మంచి కుంకుమనే ధరించాలి. (బొట్టు బిళ్లలు పనికి రావు.)
+ దుర్గాదేవిని గరికతో, తులసీ దళాలలతో పూజించరాదు.
+ నందీశ్వరుని తండ్రిపేరు శిలాధ మహర్షి.
+ శివార్చనలో మొగలిపూవు వాడకూడదు.
+ భైరవ పూజలో మల్లెపూలు ఉపయోగించరాదు.
+ శ్రీవేంకటేశ్వర స్వామి వారిని సిద్ధ గంధంతో అర్చించడం – అనంతఫలం.
+ అమ్మవారి పూజకు బంతిపూలు నిషిద్ధం.
+ సువాసన లేనివి, మరుసటి దినమే కోసినవి, పురుగు తొలిచినవి, వాడినవి పూర్తిగా విచ్చనివి అయిన పూలు ఉపయోగించరాదు.
+ లక్ష్మీతామర పూలు పూజకు సర్వశ్రేష్టం. (అందరు దేవతలకు)
+ తెల్లని పూలతో పూజించడం వలన మనః శాంతి కలుగుతుంది.
+ బ్రహ్మచారి, సన్యాసి, పూర్వ సువాసిని తాంబూల చర్వణం చేయరాదు.
+ ఆసనములో సర్వశ్రేష్ఠమైనది దర్భాసనము.
+ గృహస్తువు, పతివ్రతా సదా తాంబూల చర్వణం చేయాలి.
+ బియ్యం పిండితోనే ముగ్గు వేయాలి. (రాతి ముగ్గు వాడరాదు.)
+ మొగ్గలు కోయకూడదు. భ్రూణ హత్య చేసిన పాపం కలుగుతుంది.
+ అగరవత్తులు వెలిగించి దేవుడి చుట్టూ తిప్పకూడదు. ధూపం మాత్రం చేతితో చూపించాలి.
+ ప్రదక్షిణ చేయునప్పుడు చాలా నిదానముగా అడుగులో అడుగు వేస్తూ ప్రదక్షిణం చేయాలి.
+ రావణబ్రహ్మ నివాసమైన లంక – త్రికూటాది పర్వతం మీద వుంది.
+ రావణబ్రహ్మ అసలు పేరు పౌలస్త్య బ్రహ్మ రావణ బిరుదము ఇచ్చినది శివుడు.
+ శివుడి త్రిశూలం పేరు – విజయం.
+ శివుడి ధనుస్సు పేరు – పినాకము.
+ శివుడికి ఇష్టమైన వాద్యములలో ముఖ్యమైనది మృదంగం.
+ వ్యాకరణము – శివప్రసాదం.



mulugu.com

+ వ్యాఘ్రపాద మహర్షి, పతంజలి మహర్షి కోరికపై శివుడు ఉమా సమేతంగా ఆనంద తాండవం చేసిన చోటు చిదంబర మహా పుణ్యక్షేత్రం. అందుకే అక్కడ నటరాజా స్వామివారికి నిత్య పూజలు జరుగుచున్నాయి. దీనినే శివ నాట్య సభ అని కూడా అంటారు.
+ పార్వతీదేవి పులివాహనం - శ్వేతనంది.
+ పార్వతీ అమ్మవారి ముఖ్యపరిచారికల పేర్లు జయ, విజయ.
+ పార్వతీదేవికి గల మరో పేరే అపరాజిత. (ఓటమి లేనిది అని అర్థం.)
+ పార్వతీదేవి అమ్మవారి జన్మనక్షత్రము ఆరుద్ర నక్షత్రము.
+ విష్ణువు చక్రము - సుదర్శనము.
+ విష్ణువు శంఖము - పాంచజన్యము.
+ విష్ణువు గద - కౌముది.
+ విష్ణువు ఖడ్గము - నందకము.
+ విష్ణువు ధనుస్సు - శారఙ్గం
+ శ్రీమన్నారాయణుని సేనాధిపతి - విష్వక్సేనుడు.
+ ధర్మరాజు జన్మించినది అభిజిత్ లగ్నం - ఉత్తరాషాఢ శ్రవణా నక్షత్రం మధ్యలో వుంటుంది. అభిజిత్ లగ్నం.
+ ధర్మరాజు జన్మించినది - సింహరాశి.
+ అర్జునుడు ఉత్తరఫల్గుణి నక్షత్రమందు జన్మించాడు.
+ దుర్యోధనుడు, జరాసంధుడు, కీచకుడు, బకాసురుడు, భీమసేనుడు జన్మించినది - మూలా నక్షత్రంలో.
+ శ్రీ ఆదిశంకరాచార్యుల వారి జన్మలగ్నం కర్కాటక లగ్నం - ఆరుద్ర నక్షత్రం.
+ శ్రీ రామచంద్రస్వామివారు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నం కర్కాటక రాశిలో జన్మించారు.
+ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వక్షస్థలములో నివాసమున్నది - కలియుగ లక్ష్మి.
+ శ్రీ వేంకటేశ్వర స్వామివారు కుబేరుని వద్ద చేసిన అప్పు- పధ్నాలుగు లక్షల రామనిష్కముద్రలు.
+ మన్మథుడు భార్యపేరు - రతి.
+ మన్మథుడి మంత్రి - వసంతుడు (ఋతువు).
+ మన్మథుడికి ఐదే ఐదు పుష్పబాణాలు. అవి : ద్రావణ బాణము, తాపన బాణము, శోషణ బాణము, మోహన బాణము, ఉన్మాదన బాణము.
+ మన్మథుడి వాహనం - చిలుక.
+ మన్మథుడి రథం - మలయమారుతం.
+ సరస్వతీదేవి వీణ పేరు - కచ్ఛపము.
+ నారద మహర్షి వీణ పేరు - మహతి.
+ శ్రీ కృష్ణపరమాత్మకు నీడనిచ్చినది - కదంబ వృక్షము.
+ భీష్ముడి అసలు పేరు - దేవవ్రతుడు.
+ భీషణమైన ప్రతిజ్ఞ చేశాడు కనుక భీష్ముడు.
+ గంధర్వ రాజు పేరు - విశ్వావసువు.
+ మాతృభక్తిలో అగ్రగణ్యుడు గరుత్మంతుడు.
+ అయ్యప్పస్వామి వారు కూర్చునే ఆసన భంగిమ - సుధాసనము.
+ విభాండక మహర్షి తనయుడు ఋష్యశృంగమహర్షి. నాటి ఋష్యశృంగమహర్షి ఆశ్రమమే నేటి (శంగగిరి) శృంగేరీ పుణ్యక్షేత్రం.
+ వాల్మీకి మహర్షి పూర్వనామం రత్నాకరుడు.
+ బ్రహ్మ విష్ణువులకు జ్ఞాన బోధ చేయడానికి పరమేశ్వరుడు అగ్నిస్తంభంగా అవతరించిన ప్రదేశమే అరుణాచలం.
+ చిత్తవృత్తులను నిరోధించడమే యోగము.
+ వేద విహిత కర్మాచరణమే ధర్మము.
+ మార్కండేయ మహర్షి తపోభూమి సప్తశృంగి (అక్కడి శక్తి పీఠం ఎంతో ప్రసిద్ధమైనది.)
+ సృష్టి విజ్ఞానం కొరకు బ్రహ్మ తపస్సు చేసి పరాంబను కాంచిన, (దర్శించిన) చోటు కాంచీపురం. (నేటికంచి).
+ దుర్గాదేవి చేతిలోని కపాలం పేరు విశ్వభక్షణం.
+ గాయత్రిదేవి చేతిలోని కపాలం పేరు బ్రహ్మ కపాలం.
+ లౌకిక ప్రపంచానికి ఉపకరించేది చదువు. ఇహపరాల రెండింటికీ ఉపకరించేది విద్య.
+ విభీషణునికి శ్రీరాముడు ప్రసాదించిన అర్చా విగ్రహమే శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారు.
+ కలిపురుషుడు అడుగిడలేని ప్రదేశం నైమిశారణ్యం.
+ తొమ్మిది రాత్రులు కాశీలో ఉండిన వారికి గర్భవాస నరకముండదు.
+ తిరుమల గోవింద వరదరాజ స్వామివారి విగ్రహం సైకత నిర్మితం - అభిషేకముండదు.
+ కంచి ఏకామ్రేశ్వర స్వామివారికి మల్లెనూనెతో అభిషేకం చేస్తారు.
+ నరనారాయణుల తపోభూమి బదరికాశ్రమం.
+ మాతృభక్తి వల్ల ఇహలోక సౌఖ్యము, పితృభక్తి వల్ల స్వర్గాది సుఖాలు, గురుభక్తి వల్ల మోక్షము కలుగుతాయి.
+ మననము చేయుట ద్వారా రక్షించేది మంత్రము.
+ మంత్రక్రియలను విస్తరించి చెప్పేది తంత్రము.
+ పన్నెండు సంవత్సరముల దీర్ఘకాల యాగమునకు సత్రమని పేరు.
+ పరమేశ్వరుడు త్రిపురాసురులను సంహరించినది కార్తీక పౌర్ణమినాడు. కృతయుగం నాటి దీపావళి పండుగ ఇదే.
+ యక్షులకు రాజు కుబేరుడు. పురాణాలలో గాజుకన్ను గలవాడు ఇతడు.
+ అగ్ని దేవుడి పేరు వైశ్వానరుడు. పరమేశ్వర అనుగ్రహము వలన ఆగ్నేయ దిక్పాలకుడై అగ్ని అయినాడు.
+ గానకళలో అగ్రగణ్యుడు గంధర్వుడు. ఆహా, ఊహూ అనే పేర్లు కలిగిన గంధర్వులు గంధర్వ గానంలో మరింత దిట్టలు.

mulugu.com

+ తూర్పు దిక్కుకు అభిముఖంగా చేసే జపధ్యాన పూజా దానాది సత్కర్మలు విశేష ఫలవంతాలు.
+ మారేడు చెట్టు శివ స్వరూపము.
+ రావిచెట్టు ఆది నారాయణ స్వరూపము.
+ శనివారం తప్ప ఇతర వారములలో రావి చెట్టును తాకరాదు.
+ కదంబ వృక్షము శ్రీదేవి స్వరూపము.
+ మేడి చెట్టు మేధాదక్షిణామూర్తి స్వరూపము.
+ వేప చెట్టు దుర్గాదేవి ప్రతిరూపము.
+ గండకీ నది ఒడ్డున లభించే శిలలే సాలగ్రామ శిలలు. విష్ణుమూర్తికి ప్రతిరూపాలు.
+ చంద్రుడు మృత్యుంజయ మంత్రము జపించి క్షయ వ్యాధి పోగొట్టుకున్న ప్రదేశమే సౌరాష్ట్రలోని సోమనాథ ప్రభాస క్షేత్రము.
+ మహిషాసుర సంహారము చేసిన పిదప అమ్మవారు నెలవైన చోటే కొల్హాపురం.
+ కంసునికి శ్రీ కృష్ణ జననము గూర్చి తెలిపిన యోగమాయయే వింధ్యపర్వతాగ్రమున వింధ్యవాసినీదేవిగా వెలిసింది.
+ నరకాసురుని రాజధాని ప్రాగ్జ్యోతిషపురం. నాటి ప్రాగ్జ్యోతిషపురమే నేటి అస్సాంలోని గౌహతి.
+ నరకాసురుని పురదేవతే శక్తి పీఠములలోని కామాఖ్యాదేవి.
+ సామవేదంలోని ఉదాత్తస్వరం నుండి ని, గ, అనుదాత్త స్వరం నుండి రి, ద, స్వరితం నుండి స, మ, ప అనే ఏడు స్వరాలు పుట్టి సంగీత మూలమయినాయి.
+ చతుస్సాగర పర్యంతం లేక సాగర పర్యంతం (సముద్రం) భూభాగానికి అధిపతి అయిన వారు పూర్ణ కుంభ స్వాగతానికి అర్హుడు.
+ చతరంగ దళాధిపతి పూర్ణ కుంభ స్వాగతానికి (దేవాలయంలో) అర్హుడు. సన్యాసి, పరివ్రాజకులు కూడా అర్హులే.
+ మహనీయుల్ని అనుసరించాలి అనుకరించకూడదు.
+ అష్టదిక్‌బంధన – ఆకర్షణ – లక్ష్మీస్థాపన, సరస్వతి స్థితం గృహ వాస్తులో – ప్రధానమైనది.
+ ఆధ్యాత్మిక విషయాల్లో అపశృతులను – ప్రోత్సహించవద్దు.
+ ఎక్కువ మందికి జాతకాలు చూపించడం వల్ల – ఎక్కువ కష్టాలు వినాల్సి వస్తుంది.
+ ఎంతో అవసరం అయితేనే జాతకాలు పరిశీలనకు ఇవ్వాలి.
+ పెద్ద సిద్ధాంతులు, చిన్న సిద్ధాంతులు లేరు అందరూ విద్యార్థులే. పెద్ద సిద్ధాంతి– పరమేశ్వరుడొక్కడే.
+ విభూదిరేఖలు భక్తితో పెట్టుకోవాలి. మేకప్ జోడించకూడదు
+ గంధం స్వచ్ఛమైనది ఉపయోగించాలి. ధరించాలి ఇదే శుభప్రదం.
+ సప్తమితో కూడిన సూర్యషష్ఠినాడు–సూర్యుని పూజించి పంచగవ్యప్రాశనము చేసిన అనంత శుభయోగము.
+ సప్తమితో కూడిన సూర్యషష్ఠినాడు కుమారస్వామిని పూజించి, వస్త్రములు సమర్పించిన జీవితంలో మహత్తర కార్యజయం సొంతమగుతుంది.
+ ఋషిపంచమినాడు అడవిలో కాసిన పండ్లు, ఫలాలు తిని మీ గోత్రీకులైన ఋషులను, సప్తర్షులను పూజించిన అనంత అదృష్టము సంప్రాప్తించును.
+ జ్యేష్ఠాదేవి పూజ అష్టమి ప్రాధాన్యత గలది. అనూరాధ నక్షత్రంలో జ్యేష్ఠ దేవిని ఆహ్వానించి జ్యేష్ఠా నక్షత్రం ఉన్న రోజున పూజించి మూలా నక్షత్రం రోజున ఉద్వాసన చెప్పాలి. స్త్రీలు ఈ పూజ చేసిన అరిష్టములు పోవును.
+ మహాలయ పక్షములలో (వినాయక చవితి, ఋషి పంచమి తదుపరి ఈ పక్షాలు వస్తాలు) భరణీ నక్షత్రం ఉన్న రోజున శ్రాద్ధ కర్మలు చేస్తే గయాశ్రాద్ధ ఫలితము. ఇది అధికారం ఉన్నవాళ్ళు నిర్వహించవలసిన పితృకర్మలు.
+ భార్య రజస్వల అయిన – మహాలయ శ్రాద్ధము కూడదు. అమావాస్యయందు (మహాలయ పక్షంలో) అశ్వీయుజ మాసము శుక్లపంచమిలోపు కార్యక్రమం పూర్తి చేయాలి.
+ గయాశ్రాద్ధము చేసినవారు కూడా మహాలయ పక్షములో పితృకర్మలు చేయవలెను.– ఇందులో ఏవిధమైన మినహాయింపు లేదు.
+ పితృ పితామహా ప్రపితామహా, మాతృ పితామహి, ప్రపితా, మహి, మాతా మహామాతృ పితామహ మాతృ ప్రపితామహులను ఇతర బంధుగణ, రక్తసంబంధీకులకు, మహాలయ పక్షములలో తర్పణాదులు చేసి శుభంబులు పొందెదరు గాక.
+ అపరాహ్ణం – (మధ్యాహ్నం) శస్త్రహతునికి (మహాలయం) శ్రాద్ధ కర్మలు చేయవలెను. ఇందుకు చతుర్దశి తిథి శ్రాద్ధ సాగరమందు నిర్ణయించబడినది.
+ రవిచంద్రులు హస్తానక్షత్రము నందు ఉండగా ఏర్పడే అమావాస్యనాడు చేసే శ్రాద్ధకర్మలు. యమాగజచ్ఛాయ అందురు. వీటిని నిర్వర్తించాలి.
+ వడగండ్ల వాన – ఆంధ్రప్రదేశ్‌కు నష్టాల వాన.
+ ఉపాంగ లలితావ్రతము దేవీ నవరాత్రులలో పంచమి తిథినాడు చేయవలెను. పంచమి మధ్యాహ్నం ఉండాలి.
+ విష్కంభ యోగమున్న సమయములో కార్యసిద్ధి – అర్థఫలితము వ్యతీపాత యోగకాలములో సర్వకార్య విఘ్నములు కలుగును.
+ అంధకార నక్షత్రమందున్న గ్రహదిశయందు ఆటంకాలు సంభవిస్తాయి.
+ భూమికి జీవశక్తి ఉంది – కట్టడానికి లేదు.
+ స్థలం లోపభూయిష్టమైనప్పుడు – వాస్తు మార్పులు నిష్ఫలం.
+ జ్యోతిశాస్త్రంలో 22 లక్షలకు పైగా శ్లోకాలు (అధ్యాయాలు) తెలిసినవారు – బృహస్పతి (గురుగ్రహం)
+ 44 లక్షల శ్లోకములు (అధ్యాయాలు) తెలిసినవారు శుక్రుడు.
+ నవకోటి (9 కోట్లు) శ్లోకాలు తెలిసిన పార్వతీదేవి జ్యోతిష శాస్త్రంలో అగ్రస్థానం.

k k k



mulugu.com